# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం | 24 ఆగస్టు 2025 | ■ 16 పేజీలు





## జలపాతాల వీణ.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కట్టిపడేస్తున్న జలపాతాలు
- పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తున్న ప్రకృతి రమణీయత
- రామాయణ కాలపు నేపథ్యమున్న జలపాతాలకు నెలవు..
- తెలంగాణ రాష్ట్రంలోనే అతి ఎత్తయిన, సుందరమైన ఎక్కువ జలపాతాలు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా..
- జలపాతాలను సందర్శనకు పెరుగుతున్న పర్యటకుల సంఖ్య
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు జలహొయలు ఒలికిస్తున్న జలపాతాలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జలపాతాలపై 'ప్రభాత సమాచారం' ఆదివారం ప్రత్యేక కథనం..

8

ఆకాశంలో విరిసిన హరివిల్లు నీలిమేఘాలను మోసుకొస్తున్నట్లు.. రాళ్ల మీద నుంచి దూదిపింజలు లోయలోకి దూకుతున్నట్లు.. ఎత్తైన కొండల నుంచి మంచుతెరలను తలపిస్తూ నీటిధారలు పడుతుంటే చూసే కన్నులకు ఎంత హాయి.. పచ్చపచ్చని ప్రకృతిలో గలగల పారే సెలయేరు ఒక్కసారిగా మాయమై కొండల మీదనుంచి కిందకు జాలు వారుతుంతే మనసు పులకరిస్తుంది. ప్రకృతి చెక్కిన కొండలు వాటి మధ్య జలధారలు ప్రవహిస్తున్న తీరును చూసి మది మైమరచిపోయి పురివిప్పిన నెమలి తీరు ఎగిరి గంతేయాలనిపిస్తుంది.. ఆనందాలు పూసిన పొదరిల్లై ఆ లోకాన్ని అందుకోవాలని, ఆదమరచి కలకాలం అక్కడే ఉండిపోవాలని అనుకోకుండా ఉండలేం.. మనసు ప్రశాంతతను కోరుకున్నప్పుడు అందమైన ప్రకృతి ఒడిలో కొన్ని గంటల పాటు సేదతీరితే బాగుండునని అనుకోవడం సర్వసాధారణం.. అలాంటి రమణీయ దృశ్యాలకు నెలవు.. శోభలీనే సోయగాలకు కొలువు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా... ఈ వర్షాకాలంలో పచ్చపచ్చని ప్రకృతిలో గలగలపారే సెలయేటి అలల మధ్య సేద దీరుదాం రండి..




## 29న ఓరియంట్ సిమెంట్ కార్మిక సంఘం ఎన్నికలు

- హైకోర్టు ఆదేశాల మేరకు నిర్ణయం
- 23 నుంచి 27వరకు ప్రచారం..
- 29న ఉ॥7గంటల నుంచి ఎన్నికలు
- అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలు

రాష్ట్రంలోనే తొలిసారి

# జయహో నందీశ్వరా



- రంకెలేసిన బసవన్న.. మురిసిన రైతన్న!
- నేత్రపర్వంగా జాతర
- తాంసిలో అధికారికంగా పొలాల అమావాస్య పండుగ
- హాజరైన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ముస్తాబైన బసవన్నలు రైతులతో ఊరంతా సందడిగా మారింది. పొలాల అమావాస్య పండుగను జిల్లాలో ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా నిర్వహించింది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తాంసిలో శనివారం నిర్వహిం చిన కార్యక్రమానికి రైతులతో పాటు జనం భారీగా తరలివచ్చారు. బసవన్నల ఊరేగిం పులో సంప్రదాయం పాటిస్తూ గ్రామస్తులు ఐక్యత చాటారు. కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎమ్మెల్యే అనిల్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నర్సయ్య, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు తదితరులు హాజరయ్యారు.

-వివరాలు 10వ పేజీలో

# రూ.13.71 కోట్లు స్వాహా

- చెన్నూరు ఎస్‌బీఐ బ్యాంకు కుంభకోణంలో అసలు సూత్రదారి క్యాషియర్
- రూ.12.61కోట్ల విలువైన బంగారం, రూ.1.10కోట్ల నగదు గల్లంతు
- 9 మంది ప్రమేయం
- ఖాతాదారుల సొమ్ము పక్కదారి పట్టించిన ఉద్యోగి
- వివరాలు వెల్లడించిన మంచిర్యాల పట్టణ సీఐ దేవేందర్ రావు
- ప్రత్యేక బృందాలతో కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు..



ఎస్‌బీఐ బ్యాంకులో జరిగిన భారీ స్కాంలో గల్లంతైన బంగారం, నగదుకు ప్రధాన సూత్రధారి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న క్యాషియర్ రవీందర్ అని మంచిర్యాల పట్టణ సీఐ దేవేందర్ రావు తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ భారీ స్కాంలో ప్రధాన సూత్రధారి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న రవీందర్ ప్రధాన సూత్రధారి అని ఆయన తెలిపారు. నిందితుడు మూడు రోజుల నుంచి పరారీలో ఉన్నాడని, అతడిని అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అతనితో పాటు మరో 9పై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.




## ముగిసిన ఆడిట్

- అప్పు తీసుకుని వడ్డీ వ్యాపారులకు..
- 9 మంది ఖాతాలకు నగదు బదిలీ
- బ్యాంకులోని బంగారం తాకట్టు
- ఖాతాదారులకు ఆర్ఎం భరోసా



వివరాలు 16లో

## ఆదివాసీ రిలీజియన్ కోడ్ కోసం ఏకమవ్వాలి









# మళ్లీ... పులి భయం..!

- కాసిపేట, బెల్లంపల్లి రైతుల్లో కలవరం..
- తాజాగా మాదారం శివారులోకి పెద్దపులి..
- పశువులపై దాడి చేసి హతమార్చిన పులి
- పులి పాదముద్రలు సేకరించిన అటవీ అధికారులు
- పెద్దపులి సంచారంతో ఆందోళనలో స్థానికులు



**తాండూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం మాదారం టౌన్ షిప్ పరిసరాల్లో అడవిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఆటవీ శాఖ అధికారులు గుర్తించారు. కొన్ని రోజులుగా బెల్లంపల్లి రేంజ్ పరిధిలోని బుగ్గగూడెం, మాదారం, కుమ్రంభీం జిల్లాలోని తిర్యాణి బీట్లలో తిరుగుతున్న పెద్దపులి ప్రస్తుతం ఈ వైపుగా రావడంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పులి కదలికలపై నిఘా పెంచారు. ప్రస్తుతం పులి గుట్ట మీద ఉందని, అది అటు వైపు దిగితే తిర్యాణి వైపు వెళ్తుందని, లేకపోతే మాదారం వైపు వచ్చే అవకాశం ఉందని అటవీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడు నెలల కిందట ఇదే ప్రాంతంలో పెద్దపులి సంచరించి భయపెట్టింది. కాసిపేట మండలంలోని దేవాపూర్ ప్రాంతంలో కార్మికుల కంటపడిన పెద్దపులి అక్కడి నుండి కన్నాల(బుగ్గ) అడవుల్లో అడవి పందులను వేటాడుతూ నెల రోజుల వరకు మకాం వేసింది. అడపాదడపా బెల్లంపల్లి మండలంలోని కన్నాల అడవుల మీదుగా కాసిపేట మండలం పెద్దనపల్లి పరిసరాల్లో సంచరిస్తూ తిరిగి బుగ్గ అటవీ ప్రాంతంలోని తిష్ట వేసింది. నెల రోజుల వరకు అటవీ అధికారులతో పాటు కాసిపేట, బెల్లంపల్లి మండలాల రైతులను కంటిమీద కునుకు లేకుండా చేసింది. గత ఫిబ్రవరి 10న బెల్లంపల్లి బుగ్గ అడవులను వీడి తాండూర్ మండలం మాదారం అడవుల్లోకి వెళ్లిపోయింది. తాండూరు మండలంలోని రేపల్లెవాడ, పెగడపల్లి ప్రాంతాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు గుర్తించిన పాదముద్రలను అటవీ అధికారులు సేకరించారు. అయితే బుగ్గ అడవుల మీదుగా అంకుశం గుట్టలను దాటుకుంటూ మాదారం బీట్‌కు చేరుకున్న పెద్దపులి తిర్యాణి అడవుల్లోకి వెళ్లిందా? రేపల్లె వాడ మీదుగా రెబ్బెన మండలం పులికుంట వైపుకు వెళ్లిందా అనే అనుమానాలను అటవీ అధికారులు స్పష్టం చేయలేదు.

ఇదే క్రమంలో బెల్లంపల్లి మండలంలోని దుగినేపల్లి పరిసరాల్లో పెద్దపులి పాదముద్రలను గుర్తించడంతో నెన్నెల మండలంలోని కుష్ణపల్లి రేంజ్ లోకి వెళ్ళి పోయిందని అటవీ అధికారులు స్పష్టం చేశారు. దీంతో బెల్లంపల్లి బుగ్గ అడవుల్లో సంచరించిన పులి ఇదే అయి ఉంటుందని అధికారులు భావించారు. నెన్నల అడవులను చేరుకున్న పెద్ద పులి చిత్తాపూర్ ఆవిడ ప్రాంతాల్లో సంచరించింది. భీమారం అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన గేదెపై దాడి చేసి హతమార్చింది. పెద్దపులి కదలికలు బెల్లంపల్లి అటవీ ప్రాంతంలో కనిపించకపోవడంతో చెన్నూర్ వైపు వెళ్లిపోయిందని భావించి అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఏడు నెలలుగా ప్రశాంతంగా ఉన్న కాసిపేట, బెల్లంపల్లి మండలాల అడవుల్లో తిరిగి పెద్దపులి కలవరం మొదలైంది. ఈ రెండు మండలాల్లో రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పశువుల కాపరులు పశువులను అడవుల్లోకి మేతకు తీసుకువెళ్లేందుకు భయపడిపోతున్నారు.

ఇటీవల కాసిపేట మండలంలోని ధర్మారావుపేట సెక్షన్ పరిధిలో గల వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన పశువుల మందపై పెద్దపులి దాడి చేసి ఒక లేగ దూడను హతమార్చడం ఆందోళన రేకెత్తించింది. రెండు రోజుల కిందట దేవాపూర్ రేంజ్ పరిధిలో ఆవుపై దాడి చేసి చంపింది. దీంతో గతంలో బెల్లంపల్లి బుగ్గ అడవుల్లో సంచరించిన పెద్దపులి మాదారం అడవుల నుండి రొట్టెపల్లి అటవీ ప్రాంతంలో వచ్చి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొద్ది రోజుల కిందట బుగ్గ దేవాలయం పరిసరాల్లోని కరిశెలఘట్టం గ్రామం వరకు వచ్చి మేకల మంద పై దాడి చేసినట్లు తెలుస్తోంది. కాగా దీనిపై అటవీ అధికారుల నుండి మాత్రం ఎలాంటి సమాచారం లేదు. అయితే మాదారం టౌన్ షిప్ ప్రాంతంలోని ప్రజలు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దానికి ఎవరూ హాని తలపెట్టకుండా అటవీ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఇటీవలే ఆ పులి తిర్యాణి, కాసిపేట మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో 4 మూగ జీవాలను చంపినట్లు తెలుస్తోంది. ఆటవీ ప్రాంత సమీప ప్రజలు, పశువుల కాపర్లు పులి సంచారం విషయాన్ని దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని ఆటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు.

**తిర్యాణి అడవుల మీదుగా రాకపోకలు...**

కాసిపేట మండలం రొట్టెపల్లి అడవుల్లో సంచరించిన పెద్దపల్లి వారం రోజుల క్రితమే తిర్యాణి అడవుల్లోకి వెల్లి అక్కడి రొంపెల్లి ప్రాంతం మీదుగా తాండూర్, కాసిపేట వైపు రాకపోకలు సాగిస్తున్నట్లు తెలుస్తుంది. అటవీ గ్రామాల ప్రజలను, రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. అటవీ గ్రామాల ప్రజలు పంట పొలాలకు వెళ్లేటప్పుడు గుంపులుగా వెళ్లాలని సూచిస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో కాకుండా పశువులను గ్రామాల పరిసరాలలో మేపాలని సూచిస్తున్నారు. కరిశెలఘట్టం ప్రాంతంలో పెద్దపులి సంచరించినట్లు ఎలాంటి లేవని అటవీ అధికారులు చెబుతున్నారు. తాజాగా శనివారం మాదారం అడవుల్లో పులి సంచరిస్తున్న విషయం హడలెత్తిస్తోంది.

# బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





- అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**వంద పడకల ఆసుపత్రి తనిఖీ...**

రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలనన్నారు. డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఇబ్బందులు చూడాలన్నారు.



## శాలువాలు, కానుకలు
# నాకు తీసుకు రావొద్దు

### అనుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ సామగ్రి ఇవ్వండి

### భైంసా సబ్ కలెక్టర్‌గా అజ్మీరా సంకేత్ కుమార్

**ముథోల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ఇటీవల భైంసా డివిజన్ సబ్ కలెక్టర్‌గా అజ్మీరా సంకేత్ కుమార్ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే. అయితే పట్టణ పౌరులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు, నాయకులు తనని కలిసేందుకు విచ్చేసే క్రమంలో శాలువాలు, బొకేలు, పుష్పగుచ్చాలు ఇతర భౌతిక కానుకలు తీసుకురావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సమస్యలు తెలుసుకోవడం, అవసరమైన సహాయం అందించడం సబ్ కలెక్టర్‌గా మా ప్రధాన కర్తవ్యమనీ, గౌరవాన్ని ఏదైనా రూపంలో వ్యక్తపరచాలని అనుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రి లేదా విద్యా సంబంధిత ఇతర వస్తువులు దానం చేయగలరని తెలిపారు. ఇలాంటి సహకారల ద్వారా విద్యార్థుల విద్యా అభివృద్ధికి, మన ప్రాంత భవిష్యత్తు పురోగతికి ఒక తోడ్పాటు అందుతుందని తెలిపారు.

## 50 సంవత్సరాలుగా రాణి సతీ
# మందిరంలో భోగ్ మహాహారతి

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

పొలాల అమావాస్య సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని రాణి సతీ మందిరంలో 56 భోగ్ మహా హారతి నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. 50 సంవత్సరాలుగా ఈ మహా హారతి ప్రక్రియ కొనసాగుతుందని భక్తులు పేర్కొన్నారు.



## నవభారత సాక్షరత కార్యక్రమాన్ని
# సమర్థవంతంగా నిర్వహించాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను




అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్- నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు.



## వసతి గృహ విద్యార్థులకు
# నాణ్యమైన విద్య అందించాలి

- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి
- మెనూ ప్రకారం భోజనం అందించాలి
- విద్యార్థుల భోజనానికి నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలి
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా





**ఇంద్రవెల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, వైద్యం, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధులు పట్ల సమయపాలన పాటించాలని, ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని తెలిపారు. కార్యక్రమాలలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పనుల జాతర పేరిట
# ప్రభుత్వం నాటకం

**కాగజ్‌నగర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

పనుల జాతర పేరిట పంచాయతీ రాజ్ శాఖలో ప్రహసనం మొదలైందని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు విమర్శించారు. పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క రూ.2200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు అని ప్రజల చెవుల్లో పువ్వులు పెడుతూ కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు. గ్రామ పంచాయతీలలో చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయని, కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదని అన్నారు. గత 18 నెలలుగా గ్రామపంచాయితీలకు ఒక్క రూపాయి ఇవ్వలేని రాష్ట్ర ప్రభుత్వం, పనుల జాతర అని ఒక డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయతీలకు ఏం చేశారో చెప్పాలని మంత్రి సీతక్క కు సవాల్ విసిరారు. పనుల జాతరలో ఏఏ పనులు చేపడుతున్నారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఎన్నికల కోసం కాంగ్రెస్ మార్కు రాజకీయమని ఎద్దేవా చేశారు.

## అనాథాశ్రమంలో అన్నదానం

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్‌లోని కల్వరి యువశక్తి అనాథ ఆశ్రమంలో అనాధ వృద్ధులు, మానసిక వికలాంగుల, కుటుంబ సభ్యుల సమక్షంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కెక్‌కట్ చేసి, పండ్లు పంచిపెట్టిన అనంతరం కమిషనర్ దంపతులు అన్నదానం చేశారు.



# సంప్రదాయ పద్ధతిలో పొలాల అమావాస్య పండుగ







**ఇంద్రవెల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ఐ.టి.డి.ఎ. పరిధిలో సాంప్రదాయ పద్ధతిలో పొలాల అమావాస్య పండుగ జరుపుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం పొలాల అమావాస్య పండుగ సందర్భంగా ఇంద్రవెల్లి మండలం కేస్లాగూడ గ్రామంలో నిర్వహించిన పండుగ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ పొలాల పండుగ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వస్తుందని, పండుగను కుల, మత బేధాలు లేకుండా అందరు కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రైతులు తమ ఎద్దులను అలంకరించి హనుమాన్ మందిరంలో పూజలు జరిపించి, నవధాన్యాలతో వంటకాలను ఎడ్లకు ప్రసాదం రూపంలో తినిపించడం జరిగిందని తెలిపారు. గ్రామ పటేళ్ళు గ్రామంలో నెలకొన్న నీటి సమస్య గురించి విన్నవించగా ప్రాజెక్టు అధికారి స్పందించి త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలోని తాగునీరు, మరుగుదొడ్లు నిర్మించాలని డి.ఈ. శివప్రసాద్ ను ఆదేశించారు. అంతకు ముందు గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతిలో ప్రాజెక్టు అధికారికి శాలువా కప్పి తిలకం పెట్టి డప్పు వాయిదాలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాల పండుగలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి

**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత సురవరం సుధాకర్ రెడ్డికి ఎంసీపీఐయూ నాయకులు నివాళులర్పించారు. శనివారం బెల్లంపల్లి ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజలకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటన్నారు. పాలమూరు బిడ్డ సురవరం సుధాకర్ రెడ్డి 1942 మార్చి 25న మహబూబ్‌నగర్ జిల్లాలోని కొండ్రావుపల్లి గ్రామంలో జన్మించారని, ఆయన తండ్రి ఎస్.వెంకట్రామి రెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడని, తెలంగాణ రైతాంగ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారన న్నారు. సుధాకర్ రెడ్డి కర్నూలు మున్సిపల్ హై స్కూల్, కోల్స్ మెమోరియల్ స్కూల్లోచదివి, 1964-65 ఉస్మానియా కాలేజీ, కర్నూలు నుండి బి.ఏ పూర్తి చేసి, అనంతరం(హిస్టరీ)




1967లో ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నుండి ఎల్ ఎల్బీ డిగ్రీ పొందా రన్నారు. విద్యార్థి ఉద్యమ నాయకుడుగా 15సంవత్సరాల వయసులోనే సురవరం విద్యార్థుల సమస్యలపై ఉద్యమం ప్రారంభించారని వివరించారు. తొలి శ్వాస విడిచే వరకు పీడిత ప్రజల పక్షాన నిలబడి ఉద్యమించా రన్నారు. రాజశేఖర్, సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## మట్టిలో అమ్మవారి ప్రతిమ

**రామకృష్ణాపూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

రామకృష్ణాపూర్ పట్టణంలో స్వయంభుగా అమ్మవారి ప్రతిమ వెలిసినట్లు సమాచారం తెలుసుకున్న స్థానికులు అమ్మవారిని దర్శించుకునేందుకు తండోపతండాలుగా పోటెత్తారు. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం పట్టణంలోని ఆర్కే వన్ మార్కెట్ ఏరియాకు చెందిన ఓ మహిళకు స్వప్నంలో కనబడి ఆమెపై అమ్మవారు పూనుకోవడంతో ఆ కాలనీకి చెందిన పలువురు బతుకమ్మ ఘాట్ సమీపంలో పక్కన స్వయంభుగా వెలిసిన అమ్మవారి ప్రతిమను గుర్తించినట్లు తెలిపారు. అనంతరం అమ్మవారి ప్రతిమను స్థానిక హనుమాన్ మందిరానికి తరలించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ప్రతినెలా తనిఖీలలో భాగంగా శనివారం స్థానిక శాంతి నగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, పలువురు ప్రధాన పార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. గోదాములలో ఈవీఎంలు సరిగా ఉన్నాయా లేదా ఏదైనా సమస్యలు తలెత్తాయా అన్న కోణంలో తనిఖీ చేసినట్లు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాముల వద్ద ఉన్న భద్రతా సిబ్బందితో మాట్లాడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని, ప్రమాదాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సీపీఎస్ ఎత్తివేసి.. ఓపిఎస్ అమలు చేయాలి



**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
సీపీఎస్ విధానాన్ని ఎత్తివేయాలని, ఓపీఎస్ విధానం అమలు చేయాలని పీఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్ సింగ్, నర్రా నవీన్ యాదవ్ అన్నారు. ఈ విషయమై శనివారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవిని ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ విధానం కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో 28 తీసుకువచ్చిన రోజును ఉద్యోగ, ఉపాధ్యాయ సిపిఎస్ బాధితులకు చీకటి రోజుగా భావిస్తూన్నట్లు పేర్కొన్నారు ఈ 28 జీవోను రద్దు పరచాలని అన్నారు. ప్రభుత్వానికి తమ బాధను తెలియజేయాలని కోరారు. క్కార్యక్రమంలో రాష్ట అసోసియేట్ అధ్యక్షులు విట్టల్ గౌడ్, కనక అభిమాన్, రాష్ట్ర కార్యదర్శి ఆర్. మోహన్ సింగ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ముజీబ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగవంతం చేయాలి



**ఖానాపూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా సాగాలని ఖానాపూర్ ఎంపీడీవో చిక్యాల రత్నాకర్ రావు అన్నారు. శనివారం ఆయన మండలంలో రంగపేట, కొలంగూడా, పాత ఎల్లాపూర్, దిలావర్ పూర్, గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పర్యవేక్షించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు అందజేసిన మార్క్ ఔట్లు ఇచ్చిన లిస్టు ప్రకారం నిర్మాణం ఏ దశలో ఉందో పరిశీలించారు. సందర్భంగా పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను సందర్శించారు. ఆయనతో పాటు ఈ పంచాయతీ ఆపరేటర్ సాగర్, దివ్య, భోజన, దేవేందర్ రెడ్డి, హనుమంతు, మహేష్, తదితరులు ఉన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరు ప్రారంభం



### హాజరు తీరును పరిశీలించిన డీఐఈఓ గణేష్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేస్తున్నారు. అయితే, 20 రోజులుగా కేంద్ర ప్రభుత్వ యుడాయి సంస్థతో ఒప్పందం ముగియడంతో నెట్వర్క్ సమస్యలు, బ్యాటరీ లోపాలు వంటి సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దీనిని అధిగమించేందుకు, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ముఖ గుర్తింపు సాంకేతికత (ఎస్ఆర్ఎస్ఏ)ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ హాజరు నమోదులో కచ్చితత్వాన్ని, సమయపాలనను నిర్ధారిస్తుందని అధికారులు భావించారు. ఇందులో భాగంగానే శనివారం జిల్లాలో ఫేస్ రికగ్నిషన్ సిస్టం అమలును జిల్లా ఇంటర్ విద్యాధికారి జాధవ్ గణేష్ కుమార్ ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హాజరు తీసుకునే విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని ఆయన అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కలశాలకు హాజరు కావాలని సూచించారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
దేశవ్యాప్తంగా బ్రహ్మ కుమారీస్ సోషల్ వింగ్ నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలలో భాగంగా శనివారం మంచిర్యాల బ్రహ్మ కుమారీస్ ఆర్గనైజర్స్ సభ్యుల ఆధ్వర్యంలో సీసీసీ నస్పూర్ సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో 41 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్త దాతలకు ప్రశంషా పత్రాలను అందజేసి సేకరించిన యూనిట్లను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి రక్తనిధి కేంద్రానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ ఆర్గనైజర్స్ బ్రాంచి ఇంఛార్జీ రమాదేవి, డాక్టర్ జ్యోతి, శ్రీవాణి, సతీష్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ఎలక్ట్రికల్ హెచ్ఓడీ నారాయణ మూర్తి, మైనింగ్ హెచ్ఓడీ నరసింహా స్వామి, కంప్యూటర్ సైన్స్ హెచ్ఓడీ రవీందర్, మెకానికల్ హెచ్ఓడీ దామోదర్, సివిల్ హెచ్ఓడీ శ్యామల, మైనింగ్ హెచ్ఓడీ సుమన్, ఐఆర్సీఎస్ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక పొలాల పండగ

**ముథోల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
పొలాల అమావాస్య వేడుకలను తాలూకా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. అయితే కుంటాల మండలం ఓలా గ్రామంలో ఓ ముస్లిం రైతు గత 40 సంవత్సరాలుగా పొలాల ఎడ్ల పండగను నిర్వహించుకునే తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఓలా గ్రామానికి చెందిన షేక్ వాహిద్ తనకున్న 11 ఎకరాల పొలంలో ఎప్పుడు బసవన్నలే తోడుగా ఉండి పంటకు సహకరిస్తున్నాయని, అలాంటి బసవన్నలకు 40 సంవత్సరాలుగా పొలాల పండగను జరుపుకుంటున్నారు. పండగ రోజు ఇంట్లో మట్టి ప్రతిమలు, వ్యవసాయ పనిముట్లను ఉంచి పూజలు చేస్తూ, బసవన్నలను సైతం గ్రామంలోని రైతులతో సహా ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ ముస్లిం రైతు కుమారులు సైతం ఇదే తీరున పండగను జరుపుకుంటున్నారు. పండుగ జరుపుకునే తీరును చూసి ఇది కదా మతసామరస్యానికి పండుగ అంటూ కితాబిస్తున్నారు.





## ముంపు బాధితులను ఆదుకుంటాం

### బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్

**కన్నెపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ముంపు బాధితులను అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. శనివారం సాలిగాం గ్రామంలో పాల్వాయి పురుషోత్తం రావు ప్రాజెక్ట్ వరద బ్యాక్ వాటర్‌తో ముంపు గురైన ప్రాంతాల్లో బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరపు నర్సింగరావు తో కలిసి పరిశీలించారు. అనంతరం అక్కడ ప్రజలతో గడ్డం వినోద్ మాట్లాడుతూ.... వరద ఎక్కువ ఉన్న సమయంలో ముంపునకు గురవుతున్న ఇండ్లను పరిశీలించి ప్రభుత్వం నుండి మీకు సాయం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మీకు గతంలో రావాల్సిన పునవారవాస నష్టపరిహారాన్ని అందేలా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్నారు. వీరి వెంట తహాశీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏవో సాయి ప్రశాంత్, ఎస్ఐ భాస్కర్ రావు,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎల్పుల రోహిత్, కన్నెపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పప్పుల రామాంజనేయులు, మాజీ జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపిపి రాకేష్ శర్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జైలులో పొలాల పండుగ వేడుకలు

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
పొలాల అమావాస్య పురస్కరించుకుని జిల్లాలో రెండు రోజులుగా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం జిల్లా జైలులోను పొలాల పండుగ వేడుకలను జైలు సూపరింటెండెంట్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైలులో ఉండే పశువులకు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జైలర్ సూర్య ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ జైలర్ రాథోడ్ ప్రకాష్ సిబ్బంది ఎస్ఓపి ఖైదీలు, సిబ్బంది పాల్గొన్నారు.



# వేతనలు ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు




**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
రిమ్స్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వకపోతే ఉద్యమలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్లర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి ముజీప్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ..గత మూడు సంవత్సరాలనుండి ప్రతి నెల 10 లోపు రిమ్స్ కార్మికులకు అకౌంట్లో వేతనాలు పడేవన్నారు. కానీ గత నెల వేతనాలు ఈ నెల 23వ తేదీ అయిన వేతనాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున వెంటనే రిమ్స్ డైరెక్టర్ కానీ కాంట్రాక్టర్ కానీ వేతనాలు వచ్చే బుధవారం లోపు పెండింగ్ వేతనాలు కార్మికుల అకౌంట్ లో వేయక పోతే గురువారం నుండి ఉద్యమాలు తప్పవని రిమ్స్ డైరెక్టర్, సంబంధిత కృష్ణ కాంట్రాక్టర్ కు హెచ్చరిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో యూనియన్ రిమ్స్ బ్రాంచ్ అధ్యక్షురాలు జి.సంగీత, యూనియన్ జిల్లా నాయకులు మంగమ్మ, వెంకటేష్ పోలసాని, కమలమ్మ పాల్గొన్నారు.



### మంత్రి ఆదేశాలు బేఖాతర్

# ఇంకా ప్రారంభం కాని మరమ్మతు పనులు

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
స్వయాన మంత్రి ఆదేశాలు బుట్టదాఖలవుతున్నాయి. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. దీంతో రవాణా వ్యవస్థ దెబ్బతింది. ఈ నెల 20న జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామానికి సమీపంలో ఉన్న లో లెవల్ వంతెన (కల్వర్టు)ను పరిశీలించారు. కల్వర్టు పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన మంత్రి జూపల్లి స్పందించారు. వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం కోసం హైలెవల్ వంతెనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంత్రి పర్యటన ముగిసి మూడు రోజులు గడిచిన అధికారులు కల్వర్టుకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. మంత్రి పర్యటన సందర్భంగా హడావుడి చేసిన అధికారులు తీరుపై గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు నుంచి వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

## సకాలంలో పూర్తి చేయాలి

**బెజ్జూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్లు సకాలంలో పూర్తి చేయాలని బెజ్జూర్ ఎంపీడీవో బండారి ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రెబ్బెన గ్రామంలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టిందని, లబ్ధిదారులు ఈ నెల 31 లోగా బేస్మెంట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అవి పూర్తయిన వెంటనే ప్రతి లబ్ధిదారునికి లక్ష రూపాయలు బిల్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌరీశంకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా పొలాల పండుగ

**కన్నెపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
పశువులను పూజించే పండుగనే పొలాల పండుగగా జరుపుకుంటారు. నాట్లు వేసిన తర్వాత వచ్చే తొలకరి పండుగ కావడంతో రైతులు అనాదికాలంగా వైభవంగా పొలాల పండుగను జరుపుకుంటున్నారు. ఆచారాల ప్రకారం ఉదయాన్నే ఎడ్లను శుభ్రంగా కడిగి, మారేడు పత్రిఆకులు, జంజర పూలతో దండను తయారుచేసి పశువుల మెడకు వేస్తారు. అనంతరం వాటిని పసుపు, కుంకుమలతో పూజించి పిండి వంటలను పశువులకు నైవేద్యంగా సమర్పించారు.





# ఆవుల మందపై చిరుతపులి దాడి

### సమీప అటవీ ప్రాంత ప్రజలు
### అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారుల విజ్ఞప్తి



**లక్షెట్టిపేట, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట అటవీ రేంజ్ పెద్దంపేట సెక్షన్ పరిధిలో ఉన్న పోచంపల్లి అడవి ప్రాంతం శనివారం తెల్లవారుజామున మేత కోసం వెళ్లిన ఆవుల మందపై చిరుతపులి హఠాత్తుగా దాడి చేసింది. ఈ ఘటనలో ఆవు అక్కడికక్కడే మృతి చెందింది. మొర్రిగూడెం గ్రామానికి చెందిన ఆవు యజమాని కూడమేత సతీశ్ విషయం తెలుసుకుని అటవీశాఖ అధికారులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు కెమెరా ట్రాప్స్‌ను పరిశీలించి, చిరుత అడుగులు గుర్తించామని అటవీ క్షేత్రాధికారి అనిత తెలిపారు. అటవీ ప్రాంతంలో పులి, చిరుతపులి సంచరిస్తున్నందున సమీప గ్రామాల ప్రజలు అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని, కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో అల్తాఫ్ హుస్సేన్, ఫారెస్ట్ బీట్ అధికారి రాజశేఖర్, కలిమ్,రాజు పాల్గొన్నారు.

# సురవరం మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు




## సీపీఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని, పోరాట స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడని, మేధావిని దేశం కోల్పోయిందని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన పార్టీకి, ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు దాస్, చంద్రశేఖర్, మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ అలీఖాన్, సుదర్శన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు దేవి పోచన్న, మిర్యాల రాజేశ్వరరావు, కొట్టె కిషన్ రావు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు గొలి శంకర్, సందిప్, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



### ముంపు గ్రామాలను

## పరిశీలించిన ఎమ్మెల్యే

**భీమిని, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
భీమిని మండలం పెద్దపేట గ్రామంలో నీట మునిగి ముంపుకు గురైన పొలాలను, దెబ్బతిన్న రహదారులతో పాటు కన్నెపల్లి మండలంలోని సాలిగాం గ్రామంలో పాల్వాయి పురుషోత్తమరావు ప్రాజెక్టు వల్ల ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పరిశీలించారు. ముంపు బాధితులకు ప్రభుత్వం పరిహారం అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## 25న ఆశా వర్కర్ల ధర్నా



**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని ఈ నెల 25న కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు శనివారం కలెక్టర్ కార్యాలయంలో డీఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంటు విశ్వేశ్వర్ రెడ్డికి ముందస్తు వినతి పత్రం అందజేశారు.

## సురవరం సుధాకర్ రెడ్డికి నివాళి

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శనివారం సీపీఐ దిగ్గజనేత, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి (83) చిత్రపటానికి సీపీఐ బాధ్యులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ప్రజల పక్షాన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడిన గొప్ప నాయకుడు అని నేతలు గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో అనారోగ్యంతో కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.



# బెల్లంపల్లిలో రక్తదాన శిబిరం.. ప్రారంభించిన సబ్‌కలెక్టర్




**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఒకరి ద్వారా మాత్రమే సేకరించగలమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ సాయి మనోజ్ అన్నారు. అందుకే దాని ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందని చెప్పారు. బెల్లంపల్లి బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రాజ యోగిని దాది ప్రకాశ్ మణీజీ 18వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా లక్ష యూనిట్ల రక్తాన్ని సేకరించడంలో భాగంగా బెల్లంపల్లిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రక్తనిధి కేంద్రం ఇన్‌చార్జ్ వీ.మధుసూదన్ రెడ్డితో కలిసి సబ్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానంతో గతంలో తాను లబ్ధి పొందానని, రక్తదానం ప్రాముఖ్యత తనకు తెలుసన్నారు. రక్తదానంపై కొంతమందికి ఉన్న అపోహలను తొలగించుకోవాలని సూచించారు. అన్ని దానాలకంటే రక్తదానం చాలా గొప్పదని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రహ్మకుమారీస్ సంస్థ, రెడ్ క్రాస్ సొసైటీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు బికే పద్మ, బి కే కైవల్య, వైద్యులు మధుకర్ నాయక్, జుబేర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా బాధ్యులు కాసర్ల శ్రీనివాస్, సూపర్‌వైజర్ విజయ, సిబ్బంది రజిత, సురేష్, హరీష్, లయన్ సభ్యులు ఎర్ర సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

దర్తి అభ జనజాతీయ గ్రామీణ ఉత్సవ్ అభియాన్ ఆదికర్మ యోగి అభియాన్ పథకం కింద ఎంపికైన గిరిజన గ్రామాల్లో కావాల్సిన సంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం వచ్చే నెల 7వ తేదీలోగా ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఆదికర్మ మిషన్ బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ ముగింపు సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 25న మండల కేంద్రాలలో శాఖల వారిగా గ్రామ స్థాయి మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని అన్నారు. 29, 30 తేదీల్లో గ్రామ స్థాయి శిక్షణ తరగతులు ఎంపిడీవో కార్యాలయాల్లో నిర్వహించాలని సూచించారు. వచ్చే నెల 1 నుంచి 7వ తేదీల్లో పథకానికి ఎంపికైన గిరిజన గ్రామాల్లో గ్రామస్థాయి నోడల్ అధికారి, కార్యదర్శి అధ్యక్షతన గ్రామంలో కావాల్సిన పథకాలను గుర్తించి నివేదికలు మండల స్థాయి నోడల్ అధికారి ఎంపీడీవోలకు సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీఎంవో ఉద్దవ్, ఏటీడీవో శ్రీనివాస్, చిరంజీవి, మిషన్ భగీరథ ఈఈ సిద్దికి, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధి సదానందం,



జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని వాంకిడి సీఐ సత్యనా రాయణ హెచ్చరించారు. శనివారం కెరమెరి మండలం లోని అంబరావుగూడ. కొరారి గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో పోలీసులకు సరైన పత్రాలు లేని 24 బైక్ లభించగా వాటిని సీజ్ చేశారు. అలాగే కొరారిలో గంజాయి మొక్క పెంచుతున్న నైని చిన్నరాజం పై కేసు నమోదు చేసి. గంజాయి మొక్కను ధ్వంసం చేశారు. గిరిజన యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని.. వాటిని పండించిన. విక్రయ సేవించి వ్యక్తులపై కఠిన చర్యలు సీఐ ఉంటాయని హెచ్చరించారు.

# ఎస్టీపీపీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**జైనూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ఆధ్వర్యంలో ప్రభావిత గ్రామాల్లో వరుసగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా శనివారం జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామ పంచాయతీ భవనంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి మాట్లాడుతూ ప్లాంట్ పరిసర గ్రామాల ఆరోగ్య పరిస్థితులు అంచనా వేసేందుకు, వ్యాధులను ముందే గుర్తించి నివారణ చర్యలు చేపట్టేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించడం చాలా అవసరమన్నారు. ప్రజలందరు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షణకు సింగరేణి యాజమాన్యం పెద్దపీట వేస్తోందన్నారు. అనంతరం వైద్య బృందం శిబిరానికి వచ్చిన వారికి రక్తపోటు, మధుమేహం, కంటి సమస్యలు వంటి వ్యాధులను గుర్తించి తగిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

# క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలి



**రెబ్బెన, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. రెబ్బెన భీమన్న క్రీడామైదనంలో శనివారం 71వ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా పతకాన్ని ఆవిష్కరించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన భీమన్న క్రీడామైదానంలో అంతర్ జిల్లాల బాల్‌బ్మాడింటన్ టోర్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అతి చిన్న గ్రామంలో భారీ స్థాయిలో పోటీలు నిర్వహించడం రాష్ట్రానికే హర్షణీయమన్నారు. రెబ్బెన నుంచి జాతీయ స్థాయిలో 300 మంది క్రీడాకారులు ఆడినట్లు చెప్పారు. ఇందులో నలుగురు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్నారని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లాలో క్రీడాకారులకు తన వంతు సహాయం చేస్తామని ప్రకటించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. ఓడిన వారు గెలిచేందుకు మళ్లీ ప్రయత్నించాలన్నారు. ఈ ప్రాంతంలో క్రీడాకారులను అభివృద్ధి పరుస్తున్న ద్రోణాచార్యులు నారాయణరెడ్డితో పాటు ప్రధాన కార్యదర్శి ఎస్ తిరుపతి, షార్ప్ స్టార్ సెక్రటరీ ఎం వెంకటేశ్వర్లు చేస్తున్న సేవలను ఎమ్మెల్యే అభినందించారు. బెల్లంపల్లి జీఎం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు ఎంతగానో ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు. క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చక్కటి ప్రతిభ కనబరిచి సింగరేణితో పాటు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుక రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, ఎంమాధవి, దుర్గయ్య, వెంకటరమణ, శ్రీనివాస్, రాజన్న, ఎ.రవీందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, బయ్యన్న, మాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



### యూరియా కోసం దున్నపోతుతో

## రైతుల వినూత్న నిరసన

**ఇచ్చోడ, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

యూరియా కోసం దున్నపోతుతో రైతులు వినూత్న నిరసన తెలిపారు. ధర్నాలు, రాస్తారోకోలు చేసినా రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడంతో.. దున్నపోతుకి వినతి పత్రం ఇచ్చిన ముఖ్రా(కే) రైతులు నిరసన తెలిపారు. రాత్రనకా, పగలనకా రైతులు ఎరువుల కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో యూరియా సమస్య రాలేదని.. కాంగ్రెస్ అస్సలు పట్టించుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రాలు ఇచ్చినా సర్కార్ పట్టించుకోకపోవడంతో.. సరిపడా యూరియా ఇవ్వాలంటూ దున్నపోతుకి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు.

### ఆదివాసీ గూడెల్లో

## ఘనంగా బోడగ వేడుకలు



**నార్నూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాల్లో శనివారం బోడగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డప్పు, వాయిద్యాల మధ్య ఖొడంగ్‌లతో ఊరేగించారు. 'జాగీ మా తరి జాగే' అంటూ నినాదాలు చేస్తూ గ్రామ సమీపంలోని పొలిమేర శివారుకు ఆదివాసులు వెళ్లారు. శివారులోని పొలిమేరలో ఖొడంగ్ లకు ఆదివాసి సాంప్రదాయ పూజలు నిర్వహించారు. పొలాల అమావాస్య సందర్భంగా ఇంటింటికి తయారు చేసిన పిండి వంటలను సేకరించారు. నైవేద్యంగా వనదేవతకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అటవీ ప్రాంతంలో లభించే రకరకాల వనమూలికలను వెంట తీసుకొచ్చారు. దుష్టశక్తుల బారిన పడినప్పుడు ఈ వనమూలికలతో పొగ పెడితే దుష్టశక్తులు పారిపోతాయని వారి నమ్మకం. పిండి వంటలను ఒకచోట సేకరించి ఫలాహారంగా ఆదివాసులు సహపంక్తి భోజనాలు చేశారు.

### లోక్‌అదాలత్‌ను

## సద్వినియోగం చేసుకోవాలి



**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

వచ్చే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం వల్ల బహుళ ప్రయో జనాలు ఉన్నాయన్నారు. అనంతరం పోలీసులు ఎక్సైజ్ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. డీఎల్‌ఎస్‌ఏ ఇన్చార్జి కార్యదర్శి రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



### విద్యాశాఖకు

## మంత్రిని నియమించాలి

### ఎస్ఎఫ్ఐముగింపు సభలో రాష్ట్ర నాయకులు

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్లనే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజినీకాంత్ అభిప్రాయపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ సమరభేరి జీపు జాత ముగింపు సభకు రాష్ట్ర కార్యదర్శి నాగరాజుతో హాజరై వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్నందు వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక పోతున్నారన్నారు. ప్రైవేట్ కళాశాల యాజమాన్యలు విద్యార్థుల సర్టిఫికెట్స్ కోసం తల్లి దండ్రులను, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసుకుని డబ్బులు కట్టలేక, పై చదువులు చదవలేక విద్యని మధ్యలోనే వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా ఉన్నత విద్యా వ్యవస్థ బలోపేతనికై ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనీ, బెల్లంపల్లి నియోజక వర్గంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలనీ, చెన్నూర్ నియోజక వర్గంలో ఎస్సి కుటుంబాలు ఎక్కువగా ఉన్నప్పటికి ఎస్సీ బాలికల, బాలుర హాస్టల్ లేదని, తక్షణమే వాటిని కట్టించాలని డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం తీసుకొచ్చిన పథకానికి కూడా సరైన నిధులు కేటాయించడం లేదని, వాటిని కూడా విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లోని విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన గదులు లేక ఒకే గదిలో చదువుకోవడం(క్లాస్ రూమ్), పడుకోవడం (డార్మెంటరీ), సరైన ఆట స్థలాలు, బాత్రూముల సౌకర్యాలు లేక అనేక ఇబ్బందుల మధ్య విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా సొంత భవనాలు నిర్మించి, శిధిలావస్థలో ఉన్న సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలన్నారు. విద్యా రంగంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో కనీస 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని, విద్యా రంగంలో ఉన్న సమస్యలు చెప్పుకోవడానికి రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేని పరిస్థితి కాబ్బటి తక్షణమే రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శి శ్రీకాంత్, అభినవ్, సహాయ కార్యదర్శి నిఖిల్, యాత్ర బృందం నాయకులు నిక్షిత, సాయి వర్షిణి, ప్రదీప్, హర్షవర్ధన్, ప్రతీక్, రాంచరణ్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సవాలను శాంతియుత

# వాతావరణంలో నిర్వహించాలి

- ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పకుండా పోలీసుల అనుమతి తీసుకోవాలి
- మద్యం సేవించి మండల అలజడి సృష్టిస్తే చర్యలు
- పోలీసు అధికారులు నిత్యం పరిశీలించాలి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ




**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
వినాయక నవరాత్రి ఉత్సవాలను మతసామరస్యానికి ప్రతీకగా నిలిచేలా శాంతియుత వాతావరణంలో నిర్వహిం చుకోవాలని సీపీ అంబర్‌కిషోర్ ఝూ అన్నారు. శాంతి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్ ఉన్ నబి పండగల దృష్ట్యా ఈ సమావేశం ఏర్పాటు చేశారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 విగ్రహాలను ఏర్పాటు చేయగా మంచిర్యాల జోన్‌లో 2316 వినా యక విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు అన్ని వివరాలతో సంబంధిత పోలీసు స్టేషన్‌లో అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. శోభయాత్ర సాఫీగా సాగేలా రోడ్డు మ్యాప్ ఏర్పాట్లు పర్యావేక్షిస్తామ న్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షులు ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలన్నారు. మద్యం సేవించి మండపాల వద్దకు రావ ద్దన్నారు. తప్పనిసరిగా విద్యుత్‌శాఖ వారి అనుమతి తీసుకోవాలని నాణ్యమైన వైర్ల ను పరికరాలను వినియోగించి ప్రమాదా లను నివారించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. కొంత మంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకారలతో ఇత రుల మనోభవాలు దెబ్బతినేలా పోస్టు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటిని నమ్మవద్దని సమన్వయం పాటించాలన్నారు. అత్యవసర సమయంలో వందకు గాని లేదా 8712656597 సమాచారం అందించాలన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా కలహాలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల డీసీపీలు కరుణాకర్, భాస్కర్, స్పెషల్ బ్రాంచి ఏసీపీ మల్లా రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మహేశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





### భక్తులకు ఇబ్బందులు

# కలుగకుండా చూడాలి

**మండపాల వద్ద బందోబస్తు నిర్వహించాలి**
**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు**

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. శనివారం స్వగృహంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని గణేష్ మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గణేష్ చతుర్థి మొదలుకొని, నిమజ్జనం వరకు మండపాల వద్ద గస్తీ ఉండాలన్నారు. కరెంట్ కేబుల్స్ కింద ఉండే మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శానిటేషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎప్పటికప్పుడు పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలన్నారు. అగ్నిపమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

# బీసీ డిక్లరేషన్ అమలు కోసం సీఎంకు పోస్ట్ కార్డులు

**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్డులను పోస్ట్ చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గరలోని ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్ట్ కార్డులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో అధికారంలోకి వస్తే స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరణ, మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధతతో కూడిన మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు, ప్రభుత్వ సివిల్ కన్ స్ట్రక్షన్ మెయింటనెన్స్ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ అమలు, ఐదేండ్లలో బీసీ సంక్షేమానికి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపు, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, తదితర హామీలను ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు అవుతున్న ఏ ఒక్క హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ డిక్లరేషన్ హామీలను తూచా తప్పకుండా వంద శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# ఎర్రగుంట చెరువును పునరుద్ధరించాలని జేసీకి వినతి

**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధి ఎర్రగుంట చెరువును యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని రైతు కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ సాయి మనోజ్‌కు వినతి పత్రం సమర్పించారు. కబ్జాకు గురైన ఎర్రగుంట చెరువుపై సంబంధిత అధికారులచే విచారణ జరిపించాలని కోరారు. చెరువు కబ్జాకు గురి కావడంతో దానిపై ఆధారపడ్డ మత్స్యకారులు, గీతా కార్మికులు ఉపాధి కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మణి రామ్ సింగ్, చాంద్ పాషా , రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్ శంకర్, అంబాల మహేందర్ , గోడిసెల లక్ష్మి, దుగుట రాజకుమార్ , రాష్ట్ర కమిటీ సభ్యులు, చొప్పదండి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.





### కూరగాయల సాగుపై గిరిజన

# రైతులు దృష్టి సారించాలి

**గుడిహత్నూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలి  వారికి కావలసినటువంటి సాంకేతిక సలహాలు, సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి  ఆదిలాబాద్ జిల్లా ఉద్యాన  పట్టు పరిశ్రమ శాఖ అధికారి డి.నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయల సాగు గురించి అవగాహన కల్పించారు. శనివారం గుడిహత్నూర్ మండలంలోని మాన్కాపూర్, సోమవారం పేట లోని ఆదిమ గిరిజన రైతులకు (కొలమ రైతులకు) ఐటిడిఎ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మినీ కిట్స్‌లను పంపిణి చేశారు. 10 రకాల కూరగాయలు కలిగినటువంటి ఈ కూరగాయల సంచి ప్రాజెక్టు అధికారి  చొరువతో ఇస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని నర్సయ్య తెలిపారు. కార్యక్రమంలో 60 మంది రైతులకు కూరగాయ విత్తనాలను పంపిణీ చేశారు. ఐటీడీఏ ఉద్యానాధికారి సందీప్ కుమార్, ఎన్జీవో ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధి పరమేశ్వర్ పాల్గొన్నారు.

# పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**కుభీర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు పంటలో పసుపు పంటకు దుంప కుళ్లు, తాటాకు మచ్చ తెగులు ఆశిస్తోందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి నారాయణ పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని జంగం పార్డి (కే) తదితర గ్రామాల్లో పంటలు సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పసుపు పంట ఆకులపై అక్కడక్కడా పెద్ద మచ్చలు ఏర్పడడంతో పాటు ముదురు గోధుమ రంగులోని మచ్చల చుట్టూ పసుపు రంగు వలయం ఏర్పడుతుందన్నారు. రైతులు పసుపు పంటలు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పసుపు పంటలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ తెగుళ్ల నివారణకు మచ్చలు ఉన్న, ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలని పేర్కొన్నారు. లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండజిం లేదా 2.5 గ్రాముల మాంకోజెట్, 0.5 మి.లీ. సబ్బు నీరు లేదా ఒక గ్రామ్ థయోఫానేట్ మిథైల్ కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. ఇనుప ధాతు లోపం భూమిలో చౌడు, సున్నం, భాస్వరం ఎక్కువగా, సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న భూముల్లో ఇనుప ధాతులోపం కనిపిస్తుందన్నారు. దీనివల్ల ఆకులు తెల్లగా మారుతాయి. ఆకు పరిమాణం తగ్గి అంచుల కణజాలం దెబ్బతింటుంది. పంట చేతికొచ్చే సమయంలో దుంపలు, కొమ్ములు చిన్నవిగా తయారై నాణ్యత లోపిస్తుందని తెలిపారు. దీని నివారణకు మడిలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించడంతో పాటు లీటరు నీటిలో 5 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ లేదా 10 గ్రాముల అన్నభేది, ఒక గ్రాము నిమ్మ ఉప్పు కలిపి పైరుపై 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు రైతుల సోయా, పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.



# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే



**నిర్మల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని లక్ష్మణ చందా మండలం పొట్ట పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసి పత్రాన్ని శనివారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక అవసరాల దృశ్య 50 వేల ఎల్ఓసీ పత్రాన్ని అందించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

# జల సవ్వడి

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కట్టిపడేస్తున్న జలపాతాలు

- రాష్ట్రంలోనే అతి ఎత్తయిన, ఎక్కువ జలపాతాలు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా..
- ఇటీవల కురిసిన కుండపోత వర్షాలకు జలహొయలు ఒలికిస్తున్న జలపాతాలు

ఆకాశంలో విరిసిన హరివిల్లు నీలిమేఘాలను మోసుకొస్తున్నట్లు.. రాళ్ల మీద నుంచి దూదిపింజలు లోయలోకి దూకుతున్నట్లు.. ఎత్తైన కొండల నుంచి మంచుతెరలను తలపిస్తూ నీటిధారలు పడుతుంటే చూసే కన్నులకు ఎంత హాయి.. పచ్చపచ్చని ప్రకృతిలో గలగల పారే సెలయేరు ఒక్కసారిగా మాయమై కొండల మీదనుంచి కిందకు జాలు వారుతుంతే మనసు పులకరిస్తుంది. ప్రకృతి చెక్కిన కొండలు వాటి మధ్య జలధారలు ప్రవహిస్తున్న తీరును చూసి మది మైమరచిపోయి పురివిప్పిన నెమలి తీరు ఎగిరి గంతేయాలనిపిస్తుంది.. ఆనందాలు పూసిన పొదరిల్లై ఆ లోకాన్ని అందుకోవాలని, ఆదమరచి కలకాలం అక్కడే ఉండిపోవాలని అనుకోకుండా ఉండలేం.. మనసు ప్రశాంతతను కోరుకున్నప్పుడు అందమైన ప్రకృతి ఒడిలో కొన్ని గంటల పాటు సేదతీరితే బాగుండునని అనుకోవడం సర్వసాధారణం.. అలాంటి రమణీయ దృశ్యాలకు నెలవు.. శోభలీనే సోయగాలకు కొలువు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా... ఈ వర్షాకాలంలో పచ్చపచ్చని ప్రకృతిలో గలగలపారే సెలయేటి అలల మధ్య సేద దీరుదాం రండి..

వంగ విజయ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్



### పొచ్చెర..

**ఆదిలాబాద్ జిల్లా** బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం పరవళ్లు తొక్కుతున్నది. ధన్నూర్(బీ), అందూర్ ప్రాంతాల్లో కురుస్తున్న వానతో నీటి ప్రవాహం పెరిగింది. జలపాతం క్రాస్ రోడ్డు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. కరోనా నేపథ్యంలో అనుమతించడం లేదు.

**ఇలా వెళ్లాలి..:** నిర్మల్ నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లే జాతీయ రహదారి 44పై నేరడిగొండ మండలం ఉంటుంది. ఇక్కడి నుంచి 3.5 కిలోమీటర్లు వెళ్తే బోథ్ క్రాస్‌రోడ్డు వస్తుంది. ఇక్కడి నుంచి నాలుగు కిలోమీటర్లు లోపలికి వెళ్తే పొచ్చెర జలపాతం దర్శనమిస్తున్నది.



### పారేఖాతి..

**ఆదిలాబాద్ జిల్లా** నార్నూర్ మండలం మాన్కాపూర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో పారేఖాతి జలపాతం ఉంది. ఈ జలపాతం చుట్టుపక్కల పచ్చదనంతో కళకళాడుతున్నది. గుహపై నుంచి పడుతున్న నీటి ప్రవాహం కనువిందు చేస్తున్నది.

**ఇలా వెళ్లాలి..:** ఆదిలాబాద్ నుంచి వెళ్లి ఉట్నూర్ ఎక్స్‌రోడ్డు వద్ద దిగాలి. ఎక్స్‌రోడ్డు నుంచి మాన్కాపూర్ గ్రామానికి 25 కిలోమీటర్లు ప్రయాణించాలి. అక్కడి నుంచి 2 కిలోమీటర్లు వెళ్తే పారేఖాతి జలపాతాన్ని తిలకించవచ్చు.



### కొర్టికల్

**ఆదిలాబాద్ జిల్లా** నేరడిగొండ మండలంలో కొర్టికల్ జలపాతం ఉంది. ఇది కొర్టికల్-బి గ్రామ సమీపంలో సహజ సిద్ధంగా వెలిసింది. **ఇలా వెళ్లాలి:** నిర్మల్ నుంచి 20 కిలోమీటర్లు. ఆదిలాబాద్ నుంచి 60 కిలోమీటర్లు. హైవే 44పై ప్రయాణించాలి. ఇది జాతీయ రహదారి పక్కనే ఉంది. బ్రిడ్జి పైనుంచి కూడా జలపాతాన్ని వీక్షించవచ్చు.



### కుంటాల..

**ఆదిలాబాద్ జిల్లా** నేరడిగొండ మండలం కుంటాల గ్రామంలో ఉంది. రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా బాసిల్లుతున్నది. యేడాది మొత్తం వేల సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తుంటారు.

**ఇలా వెళ్లాలి..:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి 50 కిలోమీటర్లు ఉంటుంది. నిర్మల్ నుంచి 30 కిలోమీటర్లు జాతీయ రహదారి 44 మీదుగా నేరడిగొండ వరకు ప్రయాణించాలి. మండల కేంద్రం నుంచి కుంటాల జలపాతం వరకు మరో 11 కిలోమీటర్లు రోడ్డు మార్గం ద్వారా ప్రైవేట్ వాహనాల్లో చేరుకోవచ్చు.



### గుండాయి..

**ఆదిలాబాద్ జిల్లా** నార్నూర్ మండలంలోని నడ్డంగూడ గ్రామ సమీపం వద్ద గుండాయి జలపాతం ఉంది. ఎత్తైన రాళ్ల పైనుంచి నీటి ప్రవాహం జాలువారుతూ ఉంటుంది. వర్షాకాలంలో కనువిందు చేస్తున్నది.

**ఇలా వెళ్లాలి..:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న నార్నూర్ మండల కేంద్రానికి చేరుకోవాలి. అక్కడి నుంచి ఐదు కిలోమీటర్లు ప్రయాణిస్తే జాతీయ రహదారి ఉంటుంది. ఈ రహదారి పక్కనే జలపాతం ఉంది.



### పెద్దగుండం..

**ఆదిలాబాద్ జిల్లా** ఇచ్చోడ మండలంలోని జాతీయ రహదారి-44 నుంచి సుమారు 2.5 కిలోమీటర్ల దూరంలో కోకస్‌మన్నూర్ గ్రామం వస్తుంది. ఇక్కడి నుంచి మరో 2.5 కిలోమీటర్ల దూరం గాజిలి శివారం వరకు మెరుగైన రవాణా సౌకర్యం ఉంది. అక్కడి నుంచి అర కిలోమీటర్ కాలినడకన వెళ్లాలి. ఆహ్లాదకరమైన అటవీ ప్రాంతంలో పెద్దగుండం జలపాతం కనిపిస్తుంది.



### గాయత్రి..

**ఆదిలాబాద్ జిల్లా** ఇచ్చోడ మండల కేంద్రం నుంచి సిరిచెల్మ వెళ్లే మార్గంలో ఐదు కిలోమీటర్లు వెళ్లాక మేడిగూడ గ్రామం వద్ద గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల వస్తుంది. అక్కడి నుంచి సుమారు 5 కిలోమీటర్ల దూరంలో గుండివాగు అనే గిరిజన గ్రామానికి చేరుకోవాలి. అక్కడి నుంచి దట్టమైన అడవి గుండా మార్గం ఉంది. జలపాతం వరకు తాత్కాలిక మట్టి రోడ్డుపై ద్విచక్రవాహనాల ద్వారా వెళ్లొచ్చు. నాలుగు చక్రాల వాహనాలు జలపాతానికి సుమారు 100 మీటర్ల దూరంలోనే నిలిపి వేయాలి. అక్కడి నుంచి కాలినడకన వెళ్తే గాయత్రి(ముక్కి గుండం) జలపాతం వస్తుంది.



### మైసమాల్

**ఆదిలాబాద్ జిల్లా** గాదిగూడ మండలం ఝరి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మైసమాల్ జలపాతం ఉంది. ఈ జలపాతం వర్షాకాలంలో కనువిందు చేస్తున్నది.

**ఇలా వెళ్లాలి..:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నుంచి గాదిగూడ మండలం లోకారి(కే) గ్రామానికి వెళ్లాలి. సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించాలి. అక్కడి నుంచి ఝరి గ్రామానికి కిలోమీటరు దూరం వెళ్తే జలపాతం వస్తుంది.

### చింతల మాదార..

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా** తిర్యాణి మండలంలోని చింతల మాదార జలపాతం దాదాపు 60 అడుగుల ఎత్తు నుంచి జాలు వారుతున్నది. కొండల పైనుంచి బండ పరుపుగా ఉన్న రాళ్లపై తెల్లటి నురగ వలె ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తున్నది.

**ఇలా వెళ్లాలి..:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి దాదాపు 60 కిలోమీటర్లు ప్రయాణించి తిర్యాణి మండల కేంద్రానికి చేరుకోవాలి. అక్కడి నుంచి 15 కిలోమీటర్లు బస్సు, ఇతర ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి మాదారం గ్రామానికి వెళ్లొచ్చు. అక్కడి నుంచి మూడు కిలోమీటర్లు కాలినడకన వెళ్లాలి.



### మిట్టె..

**కుమ్రం భీం ఆసిఫాబాద్** జిల్లా లింగాపూర్ అడవుల్లో మిట్టె జలపాతం ఉంది. దీనినే సప్త గుండాలు అని కూడా పిలుస్తారు. ఇక్కడి అడవుల్లో ఒకదాని తరువాత ఒకటి ఏడు జలపాతాలు ఏర్పడ్డాయని స్థానికులు చెబుతారు.

**ఇలా వెళ్లాలి..:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి సుమారు 80 కిలోమీటర్ల దూరంలో మిట్టె జలపాతం ఉంది. జిల్లా కేంద్రం నుంచి లింగాపూర్ వరకు బస్సు సౌకర్యం ఉంది. అక్కడి నుంచి ప్రైవేట్ వాహనాల్లో పిట్టగూడ వరకు వెళ్లాలి. ఈ గ్రామం నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల వరకు అడవిలో నడిచి వెళ్లాలి. మొదట పది అడుగుల ఎత్తు నుంచి జాలువారే పెద్ద మిట్టె వస్తుంది. తరువాత 80 అడుగుల ఎత్తు నుంచి జాలువారె రెండో మిట్టె కనువిందు చేస్తుంది.



### గుండాల..

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా** తిర్యాణి మండలంలోని గుండాల జలపాతం నీటి ప్రవాహంతో జలకళ సంతరించుకున్నది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో కొండ పైనుంచి జాలువారుతున్న నీరు కొత్త అందాలను తీసుకొస్తున్నది. దాదాపు 60 అడుగుల ఎత్తు నుంచి పాల నురుగుల వలె జాలువారుతూ ఆహ్లాదం నింపుతున్నది.

**ఇలా వెళ్లాలి..:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిర్యాణి మండల కేంద్రానికి వెళ్లాలి. ఇక్కడి నుంచి పది కిలో మీటర్ల దూరంలో ఉన్న రొండపల్లి గ్రామం వరకు బస్సులో చేరుకోవాలి. అక్కడి నుంచి దాదాపు 9 కిలోమీటర్లు కాలినడకన వెళ్తే వస్తుంది.



### కనకాయి..

**ఆదిలాబాద్ జిల్లా** బజార్‌హత్నూర్ మండలంలోని బలన్‌పూర్ గ్రామ సమీపంలో కనకాయ జలపాతం పరవళ్లు తొక్కుతున్నది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి భారీగా చేరిన వరదనీరు ఎత్తైన ప్రదేశం నుంచి గలగల పారుతూ చూపరులకు కనువిందు చేస్తున్నది.

**ఇలా వెళ్లాలి..:** ఆదిలాబాద్ జిల్లాకేంద్రం నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇచ్చోడ మండల కేంద్రానికి చేరుకోవాలి. అక్కడి నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న బజార్‌హత్నూర్ మండలం బలన్‌పూర్ గ్రామం మీదుగా కాలినడకన జలపాతానికి చేరుకోవచ్చు.

## క్లిక్‌మనిపిస్తే.. కిటుకు చెబుతుంది

### కేంద్ర ప్రభుత్వ ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్‌యాప్‌తో లాభాలు

**ముథోల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

పంటలను ఆశించే చీడపీడల నివారణకు సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఓయాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయశాఖ పరిధిలోని డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ కార్యాలయం, ఐసీఏఆర్ శాస్త్రవేత్తల సహకారంతో నేషనల్ పెస్ట్ సర్వైలైన్స్ సిస్టం(ఎన్‌పీఎస్‌ఎస్) పేరిట జాతీయ చీడపీడల నిఘావ్యవస్థ అనే మొబైల్‌యాప్‌ను సిద్ధం చేసింది. దీన్ని రైతుల దరికి చేర్చే బాధ్యతను కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రానికి అప్పగించారు. కొంతమంది రైతులను ఎంపిక చేసి వారికి మొబైల్‌యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

ఈ యాప్‌లో ప్రధానంగా మూడు విభాగాలు ఉన్నాయి. చీడపీడల గుర్తింపు విభాగం(పెస్ట్ ఐడెంటిఫికేషన్ మాడ్యుల్), చీడపీడల నిఘావిభాగం(పెస్ట్ సర్వైలైన్స్ మాడ్యుల్), సలహాల విభాగం (అడ్వైజరీ మాడ్యుల్) చీడీపీడల గుర్తింపు విభాగంలో 61పంటలకు సోకే చీడపీడలు, తెగుళ్లను గుర్తించవచ్చు. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే వెంటనే పురుగు లేదా తెగులును గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది. చీడపీడల నిఘా విభాగంలో ప్రస్తుతానికి వరి, పత్తి, సోయా, మిర్చి, మొక్క జొన్న, వంగ, దానిమ్మ, ఆపిల్, అరటి, ద్రాక్ష, మామిడి, కంది, చెరకు, టమాట, మినుము, గోధుమ పంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమాచారాన్ని సమోదు చేయవచ్చు. రాబోయే కాలంలో మిగిలిన పంటలను కూడా చేర్చే అవకాశామున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ విభాగంలో క్వాంటిటేటివ్, క్వాలిటేటివ్ అనే రెండు భాగా లున్నాయి. క్వాంటిటేటివ్ భాగంలో ఎంపికచేసిన రైతులకు యాప్ ఐడీ, పాస్‌వర్డ్‌ను అధికారులు అందజేస్తారు. వారు మాత్రమే ఈ భాగాన్ని ఉపయోగించవచ్చు. ఇక క్వాలిటేటివ్ భాగంలో ఐడీ, పాస్‌వర్డ్ అవసరం లేకుండానే ఉపయోగించే అవకాశం ఉంటుంది. విభాగంలో రైతుల ఎన్‌పీపీఎస్ వెబ్‌పోర్టల్ నుంచి నిపుణుల సలహాలను చూడవచ్చు.

ఈ యాప్‌వల్ల సకాలంలో చీడపీడలను గుర్తించి నివారణకు సత్వర సమాచారాన్ని పొందవచ్చు. రైతులకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగి తద్వారా లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది. పురుగుల వ్యాప్తిని త్వరగా కనిపెట్టి నిరోధించవచ్చు. ఒక ప్రాంతంలోని ముఖ్య పంటల్లో ఉన్న చీడపీడల చారిత్రక సమాచారం నమోదు ద్వారా రాబోయే రోజుల్లో పంటల సంరక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుంది. చీడపీడలు, తెగుళ్ల సమాచారం అందుబాటులో ఉంచడం ద్వారా విధానకర్తలు వ్యవసాయరంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవచ్చు. చీడపీడల నివారణకు, సత్వర సలహాలు, సూచనలు పొందడానికి వీలుగా కేంద్రప్రభుత్వం ఎన్‌పీఎస్‌ఎస్ మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అనేకపంటలలో కీలకమైన పురుగులు, తెగుళ్ల ఉధృతి సమా చారం ఈ యాప్‌లో ఉంటుంది. రైతు నేరుగా మొబైల్ ద్వారా పురుగు లేదా తెగుళ్ల చిత్రాన్ని తీసి యాప్‌లో అప్లోడ్ చేస్తే గుర్తించి దాని లక్షణాలు, చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల సమాచారాన్ని అందజేస్తుంది.

## సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



**నార్నూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు రాథోడ్ కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ జాడి రాజలింగం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ఆగస్టు 23 తేదీన తెలంగాణ ఆవిర్భావం తరువాత జీవో తీసుకువచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న జీవోను అమలు చేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో 100 రోజులలో సీపీఎస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చి పాత పెన్షన్ విధానం తీసుకు వచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాథోడ్ రవీందర్, సభ్యులు రాథోడ్ రమేష్, విజయ్ తదితరులున్నారు.

## బోథ్ ప్రభుత్వాసుపత్రిలో ఇద్దరు వైద్యుల రాజీనామా

### ఆందోళన చెందుతున్న రోగులు

**బోథ్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్‌లు వెళ్లిపోతుండడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందని ద్రాక్షగానే మిగిలిపో తుందా అని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. ఆసుపత్రిలోని సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లు అయిన డా. శబరీరామ్, డా. సురక్ష ఇద్దరు వైద్యులు రాజీనామా చేయగా మరొక వైద్యుడు అయిన డాక్టర్. మిథిలేష్‌ను డిప్యూటేషన్‌పై నార్నూర్‌కు బదిలీ చేశారు. అయితే ఆసుపత్రికి ప్రతి రోజు దాదాపు మూడు వందల వరకు రోగులు వస్తుంటారు. వీరందరికీ వైద్యం చేయాలి అంటే డ్యూటీ డాక్టర్ నాగరాజ్ మరియు డా.లావణ్యలు ఉండడంతో అందరికీ వైద్యం అందుతుందో లేదో అని, ఉన్న ఇద్దరు వైద్యులు కూడా అత్యవసర పని నిమిత్తం సెలవు పై వెళ్ళిపోతే ఆసుపత్రికి వచ్చే రోగుల పరిస్థితి ఏమిటని పలువురు ఆందోళన చెందుతున్నారు. అంతేగా కుండా రాత్రి సమయంలో ఆస్పత్రికి వచ్చేవారు సిబ్బందితో అమర్యాదగా ప్రవర్తిస్తుండడంతో ఆసుపత్రిలోని సిబ్బంది సైతం భయభ్రాంతులకు లోనవుతున్నట్లు వాపోయారు. స్థానికులు మాట్లాడుతూ ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్యులను నియమించి రోగులకు పూర్తి స్థాయి వైద్యం అందే విధంగా చూడాలని, సిబ్బంది సైతం సమయపాలన పాటించాలని, రాత్రి సమయంలో పోలీస్ సెక్యూరిటీని కల్పించాలని అన్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరిండెంట్ డా. రవిని అడగగా ఇద్దరు వైద్యులు రాజీనామా చేశారని, మరొక వైద్యుడిని డిప్యూటేషన్‌పై నార్నూర్‌కు బదిలీ చేసారన్నారు.

## ఎమ్మెల్యే పీఎస్‌ఆర్ కోలుకోవాలని పూజలు



**మందమర్రి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

మందమర్రి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేంసాగర్ రావు మళ్ళీ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుకుంటూ చెన్నూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నూర్ నియోజక వర్గ పీసీసీ సభ్యులు నూకల రమేష్ మాట్లాడుతూ... మంచిర్యాల ఎంఎల్ఏ నెల రోజులుగా ఆరోగ్యం బాగు లేనందున ప్రజల మధ్యకు రాలేకపోయారని, ఆయురారోగ్యాలతో బడుగు, బలహీన వర్గాలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. చెన్నూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున పీఎస్ఆర్ ఎల్లప్పుడూ నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరుతున్నామన్నారు.

## మద్యం మత్తులో గొడవ

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో ఇరువురు వ్యక్తులు మధ్య మద్యం మత్తులో నెలకొన్న గొడవ ఒకరిపై హత్యాయత్నానికి దారితీసింది. స్థానికుల వివరాల ప్రకారం... శనివారం క్రాంతినగర్‌కు చెందిన మహమ్మద్ జహీర్, మహారాష్ట్రకు చెందిన ఇసాక్‌లు మద్యం మత్తులో డబ్బుల కోసం గొడవపడ్డారు. ఈ క్రమంలో కోపంతో ఉన్న ఇసాక్ అనే వ్యక్తి బీర్ బాటిల్ తో జహీర్‌పై దాడి చేశాడు. బీరు బాటిల్ తో రిబ్స్ భాగంలో పొడవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 కు సమాచారం ఇవ్వగా, ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడ్డ వ్యక్తిని రిమ్స్‌కు తరలించారు.



## నకిలీ విద్యుత్ వైర్ల విక్రయం

**ఇంద్రవెల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలో నకిలీ విద్యుత్ వైర్లు (కేబుల్) అమ్ముతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. శనివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఐపీ ఇన్వెస్టిగేషన్ / డిటెక్టివ్ సర్వీస్ లిమిటెడ్ కంపెనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి నాగేశ్వర్ ఫిర్యాదు మేరకు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ షాపులను తనిఖీలు చేయగా నకిలీ విద్యుత్ వైర్లు లభ్యమయ్యాయి. నకిలీ కేబుల్ అమ్ముతున్న బాలాజీ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకుడు ప్రవీణ్, రాహుల్ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకుడు అంతర్వేది రఘునాథ్, బాలాజీ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకుడు టగ్రే జ్ఞానిసింగ్, న్యూ బాలాజీ ఎలక్ట్రానిక్స్ నిర్వాహకుడు బస్సి దినేష్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరైనా నకిలీ వస్తువులు విక్రయించినట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి




**నిర్మల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

ఖరీఫ్ రైతులకు ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు యూరియా కాంప్లెక్స్ ఎరువులు దొరకకపోవడంతో పంట కోల్పోయే ప్రమాదం ఉందని ప్రభుత్వం వెంటనే యూరియాను డీఏపీలను జిల్లాకు సరఫరా చేయాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్ వినోద్ కార్యకర్తలు ఉన్నారు.

## అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందిన అతిక్ బేగం

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగంకు అసిస్టెంట్ ప్రొఫెసర్ నుండి అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి కల్పిస్తూ కమిషనర్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ఆమెను సత్కరించారు. 1985లో కళాశాల ప్రారంభమైనప్పటి నుండి 40 ఏళ్లలో, 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధికంగా 540 సీట్లకు 467 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు.



## గండిపడిన వట్టి వాగు కాలువకు మరమ్మతు చేయాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

గండి పడిన వట్టివాగు కుడి కాలువకు మరమ్మతులు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు దిన్‌కార్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ జిల్లా నాయకులు కార్తీక్. స్థానిక రైతులతో కలిసి ఆసిఫాబాద్ మండలం సల్పలా గూడ గ్రామ సమీపంలో గండి పడ్డ వట్టి వాగు కుడి కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో కాలువకు గండిపడి వారం పదిరోజులు కావస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలువను నమ్ముకొని వరి పంట వేసిన రైతుల పంటలు ఎండిపోతున్నాయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల స్పందించి కాలువకు మరమ్మతులు చేసి. ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సిబ్బంది పారదర్శకంగా సేవలు అందించాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

పోలీసులు ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. శనివారం కెరిమెరి పోలిస్ స్టేషన్ ను ఆయన సందర్శించి. రికార్డులను ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. స్టేషన్‌లోని పెండింగ్ కేసుల వివరాలను ఎస్ఐ సుధాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రాత్రుల్లో స్టేషన్ పరిధిలోని పెట్రోల్ పెంచాలని. పాత నేరస్తులు. రౌడీ షీట్లపై నిఘా పెట్టాలన్నారు. పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా పనిచేయాలని చెప్పారు. 100 కాల్‌పై వేంటనే స్పందించాలని.. స్థానిక గణేష్ ఉత్సవాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విధుల నిర్వహణ పట్ల సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.

## లక్కీ డ్రా నిర్వాహకులపై కేసు

### సీఐ బాలాజీ వరప్రసాద్

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**

లక్కీ డ్రా నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఆసిఫాబాద్ సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు. ఆసిఫాబాద్ పట్టణంలోని బజార్ వాడి ప్రాంతంలో కొందరు శ్రీ సంఘ సేవక్ గణేష్ మండలి పేరుతో బైక్. స్కూటీ. సైకిల్లు బహుమతులుగా ఇస్తామని. లక్కీ డ్రా కోసం జనాల నుంచి 5 వందల చొప్పున వసూలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడిచేసి 7 గురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. లక్కీ డ్రా. లక్కీ లాటరీ పేరిట ప్రజలను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అటువంటి వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

**జన్నారం, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం జన్నారం మండలంలోని తపాలాపూర్, జన్నారం పొన్కల్ తదితర గ్రామాల్లోని సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం పని చేస్తుందన్నారు. జన్నారం మండలంలో మొత్తం 90 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బాసటగా నిలవాలన్నారు.

## నిత్యావసర సరుకుల అందజేత




**జన్నారం, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోడూరి శేఖర్ కుటుంబానికి పీసీఆర్ పూర్ణచంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 50 కేజీల బియ్యన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆ నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, రవీందర్ రావు, ఫౌండేషన్ సభ్యులు పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మూల భాస్కర్ గౌడ్, మర్రి పెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడ పోటీల్లో బెల్లంపల్లి విద్యార్థుల ప్రతిభ

**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
11వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ మంచిర్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలలో బెల్లంపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభాపాటవాలను చాటుకుంటారు. మంచిర్యాల గవర్నమెంట్ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో నిర్వహించిన అండర్-14, అండర్-16, అండ్-18, అండర్-20 విభాగంలో బెల్లంపల్లి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరచారు. ప్రతిభ కనబరచిన క్రీడా కారులను కృష్ణవేణి టాలెంట్ స్కూల్ జోనల్ అకాడమిక్ మేనేజర్ నాగినేని సంపత్ రావు పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపల్ యం. రాజా రమేష్లు క్రీడాకారులను మెడల్ తో సత్కరించి అభినందించారు.




# అధికారులు ప్రజల కోసం నిష్పక్షపాతంగా పని చేయాలి

## ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలు చెల్లించే ట్యాక్స్ లతోనే జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ప్రజలు ఓట్లు వేస్తేనే ప్రభుత్వాలు ఏర్పడతాయని అలాంటప్పుడు ప్రజల కోసం పని చేయాలే తప్ప ఏ రాజకీయ పార్టీకి, నాయకుని కోసం పని చేయవద్దని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, ఇందిరమ్మ ఇండ్ల ప్రోసెడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలంలో 85, రూరల్ లో 205, మావల మండలంలో 48 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రోసెడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... రాష్ట్రం నుండి పేదల ఇండ్ల కోసం ఎన్ని ప్రతిపాదనలు వచ్చిన వాటిని మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు వస్తుంటారు పోతుంటారని, కానీ



ఉద్యోగం సాధించిన తర్వాత పదవి విరమణ పొందే వరకు ప్రభుత్వ ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అంటేనే ప్రజలని, ప్రజల నుండి వచ్చే టాక్స్ ల రూపంలో వచ్చే నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. కావున రాజకీయాలతో సంబంధం లేకుండా చిట్ట చివర ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఇప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సైతం నెరవేరుతాయని అన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మారయ్య ఆధ్వర్యంలో ఈ నెల 22న మంచిర్యాల డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో నిర్వహించిన జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ మీట్ లో భాగంగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సాంఘిక సంక్షేమ బాలుర(మంచిర్యాల) ముల్కల్ల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ కుమ్మరి మోహన్ తెలిపారు. అండర్ 14 విభాగంలో ఏనీరజ్ ట్రైయాతలాన్(ఏ) లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్, 60 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్, హై జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించగా సాయి దినేష్ ట్రైయాతలాన్(బి)లో 60 మీటర్స్ పరుగు పందెంలో సిల్వర్, లాంగ్ జంప్‌లో సిల్వర్, షార్ట్ పుట్ బ్యాక్ త్రోలో బ్రాంజ్ మెడల్ సాధించారు. 16 సంవత్సరాల విభాగంలో కే జస్వంత్ 60 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్, 600 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్, ఏ అరుణ్ కుమార్ లాంగ్ జంప్ లో సిల్వర్ మెడల్ సాధింర్నా. ఎస్ సుజిత్ లాంగ్ జంప్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వరరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.




## లిటిల్ స్టార్ పాఠశాలకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు

**జైనూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా జైనురు మండల కేంద్రానికి చెందిన లిటిల్ స్టార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రస్థాయి అవార్డు లభించిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ అసిఫ్ తెలిపారు. రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన ఎడ్యుటెక్ ఎక్స్‌ప్రో కార్యక్రమం శనివారం నీయో మందిరంలో జరిగింది. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ అధ్యక్షత వహించారు. విద్యారంగంలో విశిష్టసేవలు అందించిన పాఠశాలలకు సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డులు ప్రదానం చేశారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించడం, విలువలతో కూడిన విద్యను అందించి, అభివృద్ధి పథంలో నడిపిస్తున్నం దుకు గుర్తింపుగా అవార్డు లభించినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఉద్యమాల నిర్మాత సురవరం సుధాకర్ రెడ్డి




**బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ బాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్లో బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో శనివారం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నర్సయ్య, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా, కొండ్రావుపల్లి గ్రామంలో జన్మించారనీ తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులై, విద్యార్థి నాయకుడిగా ఎదిగాడన్నారు. సుధాకర్ రెడ్డి కర్నూలులోని ఉస్మానియా కళాశాలలో చరిత్రలో బీ.ఏ (1964) హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం లా కళాశాలలో ఎల్ఎల్‌బీ (1967) పూర్తి చేశారని తెలిపారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 1998 2004 ఎన్నికలలో ఎంపీగా విజయం సాధించారన్నారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడు దఫాలు పనిచేశారనీ, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి తిలక్ అంబేద్కర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజేష్, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు రాజం, శంకర్, ప్రశాంత్, రాజేందర్, రాజమల్లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ



**మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన పోటీలలో ఎస్ఆర్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల కరస్పాండెంటు పెట్టం మల్లేష్ తెలిపారు. అండర్ 20 బాలుర విభాగం జావెలిన్ త్రోలో ముత్తినేని వివేక్ ప్రథమ స్థానంలో నిలువగా, అండర్ 18 బాలికల విభాగం షార్ట్ ఫుట్ లో కుర్రు శ్రీవాణి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



## డైమండ్స్ లో మెరిసిపోతున్న పాయల్..

నటి పాయల్ రాజ్ పుత్ తరచూ సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ఫొటో షూట్లు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా సంప్రదాయ వస్త్రాల్లో పాయల్ ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. లంగా ఓణీ ధరించి.. ఆ దుస్తులకు తగినట్లుగా మెరిసే వజ్రాభరణాలను ధరించారు. డైమండ్ జ్యువెలరీలో పాయల్ స్టన్నింగ్ లుక్స్ నెటిజన్లను ఫిదా చేస్తున్నాయి. ఆమె ధరించిన డైమండ్ నెక్లెస్, పెద్ద చెవిదిద్దులు, ఇతర ఆభరణాలు పాయల్ అందాన్ని మరింత పెంచాయి. ఈ జ్యువెలరీ ఆమెకు రాయల్ లుక్ తీసుకొచ్చింది. పాయల్ ఈ ఫోటోలను పోస్ట్ చేయగానే, క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఇవి చూసిన అభిమానులు ఆమె అందాన్ని, ఆభరణాలను ప్రశంసిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.సాధారణంగా సినిమాల్లో గ్లామర్ పాత్రల్లో కనిపించే పాయల్.. ఈ ట్రెడిషనల్ లుక్ లో ఆకట్టుకుంది.పాయల్ ఆరెక్స్ 100 సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. ఈ సినిమాలో తన బోల్డ్ పర్ఫార్మెన్స్ తో ఫుల్ పాపులారిటీ తెచ్చుకుంది పాయల్. ఆ తర్వాత పలు సినిమాల్లో మెరిసినప్పటికీ.. పాయల్ కి అనుకున్నంత సక్సెస్ రాలేదు.రీసెంట్ గా 'మంగళవారం' సినిమాతో సూపర్ హిట్ విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో పాయల్ నటనకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు దక్కాయి.



## అదరగొడుతున్న 'మిరాయి' మేకింగ్.

యంగ్ హీరో తేజ ప్రస్తుతం ఫుల్ జోష్ లో ఉన్నాడు. కెరీర్ మొదలు అతి తక్కువ కాలంలోనే ఇండస్ట్రీలో హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. మంచి కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు. రీసెంట్ గా 'హనుమాన్' సినిమాతో 100 కోట్లు కొల్లగొట్టాడు. ప్రస్తుతం కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో 'మిరాయ్' సినిమా చేస్తున్నారు. అయితే నేడు తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మూవీ మేకింగ్ వీడియో రిలీజ్ చేశారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాల కోసం తేజ ఏ రేంజ్ లో సహసాలు చేశాడో ఈ వీడియోలో కనిపిస్తోంది. ఈ వీడియో మీరు కూడా చూసేయండి.

# అప్పుడు మిస్.. ఇప్పుడు జాక్ పాట్!



ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో కుర్ర హీరో ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. మహేష్ బాబు అన్న రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ హీరోగా తెలుగు తెరపై ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే యాక్టింగ్ కెరీర్ కి సంబంధించి జయకృష్ణ నటన, డాన్సులు, ఫైట్స్ లో పూర్తిగా శిక్షణ పొందారట. దీంతో ఘట్టమనేని ఫ్యామిలీ జయ కృష్ణను హీరోగా లాంచ్ చేసేందుకు సిద్ధమవుతోంది. ఆర్.ఎక్స్ 100 ఫేం అజయ్ భూపతి దర్శకత్వంలో జయకృష్ణను హీరోగా లాంచ్ చేస్తున్నారని టాక్. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలైనట్లు సమాచారం. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, వైజయంతి మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. అయితే తాజా అప్డేట్ ప్రకారం.. ఈ సినిమాలో.. అప్పట్లో తన గ్లామర్, డాన్సింగ్ స్టైల్, యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన బాలీవుడ్ బ్యూటీ రవీనా టాండన్ కూతురు రాషా తడానీ జయకృష్ణ సరసన హీరోయిన్ గా నటిస్తున్నారనే వార్త నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. అయితే కొద్దిరోజుల క్రితం నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ జోడీగా ఈ బ్యూటీ నటిస్తుందని వార్తలు వచ్చాయి. కానీ, ఏమైందో తెలియదు.. ఆ ప్రాజెక్ట్ ఆగిపోయింది. దీంతో రాషా టాలీవుడ్ ఎంట్రీకి కూడా చెక్ పడింది. అప్పుడు మిస్సైనా.. ఇప్పుడు జయకృష్ణ సినిమాతో రాషా టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్లు సినీ వర్గాల్లో టాక్.ఇప్పటికే రాషా 'ఆజాద్' అనే సినిమాతో హిందీ తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అజయ్ దేవగన్ మేనల్లుడు అమన్ దేవగన్ జోడీగా మెరిసింది. రాషా కూడా తల్లికి తగ్గ తనయ అన్నట్లుగా ఈ సినిమాలో తన గ్లామర్, డాన్సింగ్ స్కిల్స్ తో కుర్రకారును, సినీ ప్రియులను ఫిదా చేసింది. ఏదేమైనా కెరీర్ ఆరంభంలోనే రాషా వరుసగా స్టార్ కిడ్స్ సరసన మెరిసే అవకాశాలు అందుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే రవీనా టాండన్ తెలుగులో నటించిన సినిమాలు తక్కువే! కానీ ప్రతి సినిమా కూడా పెద్ద హిట్టు. తన గ్లామర్, డాన్సింగ్ స్టైల్, యాక్టింగ్ తో 90's కలల రాణిగా వెలుగొందింది. అప్పట్లో బాలయ్య సరసన 'బంగారు బుల్లోడు' సినిమాతో సంచలనం సృష్టించింది. ఈ సినిమాలో ఆమె గ్లామర్, డాన్సింగ్ స్టైల్ కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది. 90's లో టాలీవుడ్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా ఇండస్ట్రీని ఏలింది. ఇప్పుడు తన కూతురు రాషా కూడా తన మార్గంలోనే అడుగులు వేస్తోంది. తన నటన నైపుణ్యాలతో మంచి అవకాశాలు అందుకుంటోంది. రాషా సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. తరచూ గ్లామరస్ ఫొటో షూట్లు, బ్రాండ్ ప్రమోషన్ వీడియోలు పోస్ట్ చేస్తుంటుంది. రాషా ఇన్ స్టాగ్రామ్ లో 3 మిలియన్ పైగా ఫాలోవర్లు ఉన్నారు. ఇది మాత్రమే కాదు రాషా ఫ్యాషన్ లుక్స్ నెట్టింట బాగా వైరల్ అవుతుంటాయి.

## వియత్నాంలో రవీనా రవి అందాలు..



తమిళ నటి అయినా రవీనా రవి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా వియత్నాం వెళ్లగా అక్కడ కొత్త కాస్ట్యూమ్‌లో ఉన్న ఫొటోలను షేర్ చేసింది. వీటిలో క్యూట్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లతో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వియత్నాంలో రవీనా రవి అందాలు. వియత్నాం కాస్ట్యూమ్‌లో సూపర్‌గా ఉన్న బ్యూటీ. ప్రకృతి మధ్య బ్యూటీ అందాలు. నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలు. ప్రశంసల వర్షం కురిపిస్తున్న నెటిజన్లు. ఈ అవుట్ ఫిట్ బాగా సెట్ అయ్యిందంటున్న నెటిజన్లు.

# భార్య ఆత్మహత్య చేసుకున్న బావిలోనే దూకి భర్త బలవన్మరణం



## భార్య చనిపోవడం.. తనపై కేసు నమోదు కావడంతో మనస్థాపంతో ఆత్మహత్య

తలమడుగు, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
వ్యవసాయ బావిలో దూకి భార్య ఆత్మహత్య చేసుకున్న అదే బావిలో, కొన్నాళ్ళకు భర్త సైతం దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు, ఎస్ఐ రాధిక తెలిపిన వివరాల ప్రకారం... తలమడుగు మండలం బరంపూర్ గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో శనివారం ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గమనించారు. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి, విచారించగా ఆదిలాబాద్‌లోని రామ్ నగర్ కాలనీకి చెందిన దేవి ప్రసాద్ అనే వ్యక్తి మృతదేహంగా గుర్తించారు. ఇదిలా ఉండగా గత నెల రోజుల క్రితం దేవి ప్రసాద్ భార్య సుహాసిని సైతం ఇదే బావిలో పడి ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. భర్త దేవి ప్రసాద్ వేధింపులతో తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని సుహాసిని కుటుంబ సభ్యులు గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా దేవి ప్రసాద్‌పై కేసు నమోదు చేశారు. తనపై కేసు నమోదు కావడంతో పాటు భార్య తరపు వారి బెదిరింపులతో మనస్థాపం చెందిన భర్త దేవి ప్రసాద్, భార్య ఆత్మహత్య చేసుకున్న బావిలోనే దూకి తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.



పశువులను తరలిస్తున్న

## వాహనం స్వాధీనం

దహెగాం, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలం లగ్గం ఎక్స్ రోడ్డు వద్ద శనివారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేపట్టారు. బొలెరో వాహనంలో ఆరు పశువులను అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇలియాస్ నవాబ్ ఖురేషి, మొహమ్మద్ రహ్మత్, షకీల్ ఖురేషి, ఫరీద్ లను అరెస్ట్ చేసి, వాహనాలు సీజ్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ సీఐ రానా ప్రతాప్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో అక్రమ కార్యకలాపాలు, ముఖ్యంగా పశువుల అక్రమ రవాణా, స్మగ్లింగ్, గ్యాంబ్లింగ్, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్స్ విజయ్, మధు, రమేష్, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్స్ సాయి, తమ్మీర్ ఖాన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరాలపై దాడి



కోటపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం కొల్లూరు గ్రామ సమీప గోదావరి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న కోడిపందాలలో చెన్నూరు, మహారాష్ట్ర ప్రాంతాలవారు పాల్గొంటున్నారని ముందస్తు సమాచారంతో శనివారం కోటపల్లి ఎస్ఐ రాజేందర్, పోలీసు సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేశారు. చమత్కారి శంకర్, పాలరపు సమ్మయ్య, గగ్గూరు తిరుపతి, రమేష్ మదనయ్య, గంట రవి, తుంగపిండి శ్రీకాంత్, ఆలం చిరంజీవి, పోలోజు సుధాకర్, సదయ్యలను అదుపులోకి తీసుకోగా మరికొందరు అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. పట్టుబడిన వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, రెండు కోళ్లు, రూ. 5,400 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజేందర్ తెలిపారు. కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక చర్యల్లో పాల్గొనేవారిపై ఎలాంటి ఉపశమనం ఉండదని, కేసులు నమోదు చేసి శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూజారి మృతికి ఎమ్మెల్యే సంతాపం



బెల్లంపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
తీవ్ర అనారోగ్యంతో మృతి చెందిన బెల్లంపల్లి రామాలయ ప్రధాన అర్చకులు చిమిరాల వేణుగోపాలచార్యులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి తీవ్ర అనారోగ్యంతో శ్రీ కోదండ రామాలయం ప్రధాన పూజారి వేణుగోపాల ఆచార్యులు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పూజారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అధికార లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు







ముథోల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
అధికార లాంఛనాలతో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు జరిగాయి. గత నాలుగు రోజుల క్రితం న్యూఢిల్లీలోని దేశ వైమానిక దళంలో పనిచేస్తున్న ముథోల్ మండలం తెల్ల తరోడ వాసి లక్ష్మి ఈశ్వర్ ప్రసాద్ (25) వాటర్ ఫాల్లో పడి చనిపోగా, శనివారం అతని అంత్యక్రియలు స్వ గ్రామంలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. ఎయిర్ ఫోర్స్ అధికారి ప్రవీణ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ అంత్యక్రియలు జరిగాయి. ఇక చివరి చూపు కొరకు మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, సిఐ మల్లేష్, ఎస్ఐ బిట్ల పెర్సిస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుదాఘాతంతో ఒకరి మృతి



మంచిర్యాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
హాజీపూర్ మండలం దొనబండ గ్రామ శివారులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్‌లో విద్యుదాఘాతంతో వాచ్‌మెన్ మృతి చెందాడు. లక్షెట్టిపేట మండలం గుల్ల కోటకు చెందిన ఆవునూరు లింగయ్య (55) అనే వ్యక్తి గత 15 ఏళ్లుగా ఫంక్షన్ హాల్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడని హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు. ఫంక్షన్ హాల్ పక్కనే ఉన్న పెట్రోల్ బంక్‌లో ఇనుప స్తాందును పెట్రోల్ బంక్‌లో పనిచేసే బుర్ర వెంకటేష్ గౌడ్ సహాయంతో ఫంక్షన్ హాల్‌లోకి తీసుకొని వస్తుండగా పైన ఉన్న 11 కె.వి విద్యుత్ తగిలి విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ప్రమాదంలో ఆవునూరు లింగయ్య అక్కడికక్కడే మృతి చెందగా రామగుండం మండలం కుందన పల్లి గ్రామానికి చెందిన వెంకటేశం గౌడ్‌కు గాయాలయ్యాయని వివరించారు. గాయపడిన వెంకటేష్ గౌడును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ ఆకుల అశోక్, హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్, నస్పూర్ ఎస్సైలు ఉపేందర్ రావ్, జితేందర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మృతుడికి భార్య రాజవ్వ, కుమారుడు జయరాజ్, కుమార్తె వసంత ఉన్నారు. కుమారుడు జయరాజ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## జనావాసాల్లో కొండ చిలువ



నిర్మల్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
జిల్లా కేంద్రం దివ్యనగర్ కాలనీలోని ఓ ఇంటి ఆవరణలో శనివారం రాత్రి 8 అడుగులకు పైగా ఉన్న భారీ కొండచి లువ కన్పించింది. ఆ ఇంటి వారు గమనించి వెంటనే శాంతినగర్ కాలనీకి చెందిన పాములు పట్టే స్నేక్ క్యాచర్ అనిల్‌కు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అనిల్ అత్యంత చాకచక్యంగా కొండ చిలువను బంధించాడు. కొండ చిలువను సమీప అటవీ ప్రాంతంలో విడిచి పెట్టనున్నట్లు ఆయన పేర్కొన్నాడు.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

కౌటాల, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
కనికి గ్రామానికి చెందిన మధుకర్ (34) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విజయ్ శనివారం తెలిపారు. మధుకర్ కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. శుక్రవారం రాత్రి మద్యం మత్తులో భార్యతో గొడవపడి ఆవేశంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు సిర్పూర్(టి) సామాజిక ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ఎస్సై ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పండుగ పూట విషాదం



చింతలమానేపల్లి, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
పోలాల పండుగపూట విషాదం చోటు చేసుకుంది. పండుగ సందర్భంగా శనివారం పశువులను కడిగేందుకు కుంట వద్దకు వెళ్లిన యువరైతు కుంటలో పడి మృత్యువాత పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన జోడి గురుదాస్ (28) పశువులను తీసుకుని నీటికుంట వద్దకు వెళ్లాడు. మట్టిత వ్వకాలతో కుంటలోతు ఎక్కువగా ఉండడంతో నీటిలో పడి ఈత రాక మృతి చెం దాడు. కొంతమంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ఇస్లావత్ నరేశ్ అక్కడికి చేరుకుని ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని వెలికితీసి పంచనామా నిమిత్తం తరలించారు. మృతుడి తండ్రి ఆనందావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## బోన్ క్యాన్సర్ విద్యార్థి మృతి



లక్ష్మణచాంద, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పులిఅన్వేశ్ (18) అనే యువకుడు బోన్ బోన్ క్యాన్సర్ ఇంటర్ మృతి చెందాడు. ద్వితీయ సంవత్సరం చదువు తున్న యువకుడు గత కొంత బోన్ క్యాన్సర్ కాలంగా బాధపడుతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈక్రమంలో శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

## ఆర్థిక ఇబ్బందుల బలవన్మరణం



శ్రీరాంపూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
ఆర్థిక ఇబ్బందులతో సింగరేణి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం శ్రీరాంపూర్ ఏరియా హిమ్మత్నగర్కు చెందిన చింతల నర్సింగం (47) శ్రీరాంపూర్ ఏరియా ఓసీలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా ఆందోళన చెంది శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నాటుసార పట్టివేత

కడెం, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)
పెద్దూర్ తండా నుంచి చిన్నబె ల్లాల్ గ్రామానికి నాటుసార తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రంగస్వామి తెలిపారు. పెద్దూర్ తండాకు చెందిన ఇస్లావత్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి, బైక్, మొబైల్, 15 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకున్నామన్నారు.





# రంకెలేసిన బసవన్న.. మురిసిన రైతన్న

■ నేత్రపర్వంగా జాతర ■ తాంసిలో అధికారికంగా పోలాల అమావాస్య పండుగ ■ హాజరైన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

































# జయహో నందీశ్వరా..

- రంకెలేసిన బసవన్న.. మురిసిన రైతన్న!
- కనుల పండువగా పొలాల అమావాస్య
- నేత్రపర్వంగా ఎద్దుల జాతర
- తాంసిలో అధికారికంగా పొలాల అమావాస్య
- హాజరైన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)** పొలాల అమావాస్య సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తాంసి మండలంలో శనివారం బసవన్నల పండగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది.. ఇందులో ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని కప్పర్లలో ఉదయం నుంచే ఎడ్లను పోటీపడి అలంకరించారు. సాయంత్రం 4 గంటల సమయంలో పెద్దఎత్తున డప్పుచప్పుళ్ల మధ్య వందల సంఖ్యలో ఎద్దులతో పార్వతీ పతి.. హరహర మహదేవ.. శంభోశంకర అంటూ శోభాయాత్ర నిర్వహించారు. బసవన్నలకు ప్రత్యేక పూజలు చేశారు. తరువాత ఊరేగింపుగా తరలివెళ్లి గ్రామ దేవతలు, హనుమాన్ ఆలయం చుట్టూ తిప్పారు. అనంతరం ఆడబిడ్డలు మంగళహారతులివ్వగా రైతులు నైవేద్యాలు సమర్పించారు. తర్వాత బంధువులు, కుటుంబ సభ్యులు, వ్యవసాయ కూలీలతో సహపంక్తి భోజనం చేశారు. జిల్లాలోని తాంసి మండల కేంద్రంలో చారిత్రాత్మిక ఘట్టం ఆవిష్కృతమైంది. రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో అధికారికంగా పోలాల పండగ వేడుకల మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకగా, ప్రొఫెసర్ తిరుమల్ రావ్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం ఆద్వర్యంలో శనివారం అధికారికంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అతిధులను గ్రామస్తులు సంప్రదాయ మేళతాళాలతో, ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి పండుగకు శుభారంభం చేశారు. అనంతరం కార్యక్రమ నిర్వహణకు మూల కారణమైన ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంచి అలంకరణలతో ఉన్న ఎద్దులను గుర్తించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... ఈ పండుగలు గ్రామీణ జీవన శైలిలోని సంప్రదాయాలను, వ్యవసాయానికి ఉన్న గౌరవాన్ని ప్రతిబింభించేవని అన్నారు. జిల్లాలో జరుగుతున్న వేడుకను రాష్ట్ర పండగ నిర్వహణ కోసం కృషి చేస్తామన్నారు. పండుగ ప్రాశస్త్యాన్ని నలుదిశలా చాటిచెప్పేలా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా ఘనంగా నిర్వహించుకున్నామని, వచ్చే ఏడాది ఆదిలాబాదు నుండే కాకుండా హైదరాబాదు నుండి పర్యాటకులు వచ్చేలా పొలాలను రాష్ట్ర పండుగగా జరుపుకునేందుకు కృషి చేయాలి అన్నారు. ఆదిలాబాదు జిల్లాకు వందల ఏళ్ల చరిత్ర ఉందని, ఈ పండుగ రైతులు, పశువులు ప్రకృతితో ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగాల తెలియజేస్తుందన్నారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో...

**ఆసిఫాబాద్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)** జిల్లా వ్యాప్తంగా శనివారం పొలాల అమావాస్య పండుగను ఘనంగా నిర్వహిచారు. జిల్లా కేంద్రంలో రైతులు పొలం పనులు పూర్తి అయిన నేపథ్యంలో ఎడ్లకు ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల వద్దకు తీసుకెళ్లారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఎక్కువగా కనిపించే ఈ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో సాయంత్రం అందంగా అలంకరించిన ఎడ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, మాజీ ఎంపీపీ బాలేష్‌గౌడ్, నాయకులు చరణ్, మల్లేష్, రమేష్, మారుతి, అరిగెల నాగేశ్వర్‌రావు, విశాల్‌లు ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. కుమరం భీం చౌక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీచౌక్ వద్ద గల అంకమ్మరాజు ఆలయం వరకు సాగింది. అంకమరాజు ఆలయం వద్ద ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ అలీబిన్ అహ్మద్, నాయకులు సరస్వతి, నాయకులు వెంకన్నలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు ర్యాలీలో పాల్గొనడం దానిని చూడడానికి ప్రలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. స్థానిక సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం పొలాల అమావాస్య పండగను రైతులు, పట్టణవాసులు ఘనంగా నిర్వహించారు. సిర్పూరు ఎమ్మెల్యే హరీష్ బాబు తన నివాసంలో ఆవుకు పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జూరు :** బెజ్జూరు మండలంలో శనివారం పొలాల అవావాస్య పండగను ఘనంగా జరుపుకున్నారు. రైతులు పశువులను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాల చుట్టూ పశువులతో ప్రదక్షిణ నిర్వహించి నైవేద్యం సమర్పించారు.

**వాంకిడి :** మండలంలో పొలాల అమావాస్య పండుగను శనివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే రైతులు ఎద్దులను శుభ్రంగా కడిగి అలంకరించారు. సాయంత్రం మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద బసవన్నలను ప్రదక్షిణలు చేయించి ప్రత్యేక పూజలు జరిపారు. శ్రావణ మాసం ఉపవాసలతో ఉన్న రైతులు సాయత్రం తమ ఇళ్ల వద్ద ఎద్దులకు ప్రత్యేక పూజలు జరిపి ఉపవాసాన్ని విరమించారు.

**సిర్పూర్(టి) :** పొలాల పండగ ఆనందోత్సవాన్ని కలిగిస్తుందని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. మండలంలో పొలాల పండగ సందర్భంగా టోంకిని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం టోంకిని గ్రామంలో గ్రామంలో పశువుల శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లావణ్య, సాయి, శంకర్, సత్యనారాయణ, ప్రశాంత్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

**కౌటాల :** మండలంలోని పొలాల అమావాస్య పండగను జరుపుకున్నారు. వ్యవసాయ పనుల పూర్తి అయిన తరువాత బసవన్నలను పూజించడం ఈ ప్రాంత అనవాయితీ. మహారాష్ట్ర సంస్కృతిని పోలి ఉన్న పొలాల అమావాస్య పండగను ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహిస్తారు. పశువులను ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల చుట్టు ప్రదక్షిణలు నిర్వహించారు.

**పెంచికలపేట :** మండలంలోని రైతులు పొలాల పండగను వైభవంగా నిర్వహించారు. రైతులు పశువులకు పూజలు నిర్వహించి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాల చుట్టు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం నైవేద్యాన్ని సమర్పించారు.

**చింతలమానేపల్లి :** మండలంలో పొలాల పండగను ఘనంగా జరుపుకున్నారు. రైతులు ఎడ్లకు పూజలు నిర్వహించి ఆయా గ్రామాల్లో గ్రామ దేవతల ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు.

**దహెగాం :** మండల వ్యాప్తంగా పొలాల పండగను ఘనంగా జరుపుకున్నారు. పశువులను సమీప వాగులో, చెరువుల్లో శుభ్రం చేసి రంగులతో అలంక రించారు. అనంతరం సమీపంలో ఆలయాల చుట్టు ప్రదక్షణలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.













# ఆదివాసీ రిలీజియన్ కోడ్ కోసం ఏకమవ్వాలి

## మహారాష్ట్రలో జరిగిన ఆదివాసీ సంఘాల గోల్డెన్ జూబ్లీ మహాసభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)**
మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా తాంసా కేంద్రంలో శనివారం ఆదివాసీ సంఘాల గోల్డెన్ జూబ్లీ మహా సభ జరిగింది. సభలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో పాటు జార్కండ్, మహారాష్ట్ర కు చెందిన ఆదివాసీ నేతలు పాల్గొన్నారు. దేశంలో ఆదివాసీ రిలీజియన్ కోడ్ ఆవశ్యకతను వక్తలు వివరిస్తూ అందు కోసం దేశంలోని ఆదివాసులంతా ఒకటై ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్,బిర్సా ముండా, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ దేశంలోని ఆదివాసీలు ఒక్కటి కావాలని మన హక్కుల కోసం కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసులు దేశ మూలవాసులై నప్పటికీ ప్రత్యేక మతం కోడ్ లేదని దాని కోసం



దేశం మొత్తంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ఉద్యమ కారులు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే తాను మధ్యప్రదేశ్, ఒడిశాలో పర్యటించి ఇదే అంశం మీద పోరాటం చేయాలని పిలుపు ఇచ్చానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొమరం భీమ్, బిర్సా ముండా లను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. ఆదివాసి హైతో ఇష్ దేశ్ హై ఇష్ దేశ్ హై తబి ఆదివాసీ హై.. అంటూ అడవి పై కూడా ఆదివాసులకు సంపూర్ణ అధికారం ఉందని.. జంగల్ హైతో అదివాసి హై,ఆదివాసీ హై తో తబి జంగల్ హై అనే నినాదంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన పథకాలు అమలావుతున్నాయని అమలవుతున్నాయని ముఖ్యంగా ఆదివాసులకు అటవీ హక్కుల భూములకు ఇందిర జల సౌర విద్యుత్ పథకం ద్వారా రూ.6 లక్షలతో బోర్వెల్ మోటార్ ద్వారా సాగు నీరు అందించెందుకు నిర్ణయించారాని గుర్తు చేసారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు, యువత సామాజికంగా, ఆర్థికంగా బలపడే విధంగా పథకాలను అమలు చేస్తుందని మహారాష్ట్ర ప్రభుత్వంలో కూడా అలాంటి పథకాల కోసం పోరాటం చేయాలని సూచించారు. రాహుల్ గాంధీ వోట్ చోరీ పై ఉద్యమం చేయడంపై మన మంత కూడా తనకి మద్దతుగా



నిలబడాలని కోరారు. బీజేపీ మన సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తోందని విమర్శించారు.ఆదివాసీల సాంప్రదాయాలు అన్ని మతాలకంటే భిన్నంగా ఉంటాయి, ప్రకృతిని పూజిస్తారాని సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ మంత్రి శివరాజ్ మొఘ్, జర్కండ్ మాజీ మంత్రి, వివిధ రాష్ట్రాల ఆదివాసీ నాయకుల తో పాటు ఇంద్రవెల్లి మార్కెట్ చైర్మన్ ఉత్తమ్ ముఖదే, ఇంగిల్ కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

---



### చెన్నూరు ఎస్‌బిఐ బ్యాంకు స్కామ్‌లో

# రూ. 13.71 కోట్లు స్వాహా

- అసలు సూత్రదారి బ్యాంకు క్యాషియర్
- మరో 9 మంది ప్రమేయం
- ముగిసిన ఆడిట్ ■ రంగంలోకి దిగిన పోలీసులు



**చెన్నూర్, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎస్‌బీఐ 2 బ్యాంకులో క్యాషియర్ మొత్తంగా రూ. 13.71 కోట్ల బంగారం, నగదు స్వాహా చేసినట్లు తెలిసింది. బ్యాంక్‌లో జరిగిన స్కామ్‌పై కొనసాగుతున్న ఆడిట్ శనివారం ముగిసింది. బ్యాంకు రీజనల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా వెల్లడించిన వివరాల ప్రకారం 402 మంది ఖాతాదారులకు చెందిన గోల్డ్‌లోన్ బంగారం 20 కిలోల 490 గ్రాములు, నగదు రూ. 1,10,27,617 స్వాహా అయినట్లు తేలింది. బ్యాంకు క్యాషియర్ రవీందర్ ఈ స్వాహా పర్వానికి సూత్రాధారి కాగా మరో 9 మంది ప్రమేయం ఉన్నట్లు తేల్చారు. బ్యాంకులో ప్రైవేటు అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్కాకుల సందీప్‌తోపాటు క్యాషియర్ రవీందర్, మిత్రులు, సన్నిహితులైన కొంగండి దీరేష్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత, ఉమ్మల సురేష్, కోదటి రాజశేఖర్, గౌడ సుమన్, యేసంపల్లి సాయికిరణ్, మోత్కూరి రమ్య వీరి పేర్లపై ఉన్న అకౌంట్‌లకు ఈ నగదు బదిలీ అయినట్లు తేలింది. మళ్లీ వీరి అకౌంట్‌ల నుంచి 50 మంది అకౌంట్‌కు నగదు బదిలీ అయి చివరకు మళ్లీ క్యాషియర్ రవీందర్ అకౌంట్‌కుచేరింది.చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్. సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీష్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

**అధికారుల వైఫల్యమే కారణం...**
బ్యాంకులో జరిగిన స్కామ్‌కు సంబంధించి అధికారుల వైఫల్యమే కారణమని తెలుస్తోంది. గత సంవత్సరం అక్టోబరు నుంచి ఈ సంవత్సరం ఆగస్టు 20 వరకు బంగారంతో పాటు నగదు స్వాహా అయినా అధికారులు గుర్తించకపోవడం వారి వైఫల్యమేననే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆడిట్ జరుగుతుండగా గడిచిన 10 నెలల కాలంలో రెండు సార్లు ఆడిట్ జరిగినా ఆ సమయంలో అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనే ప్రశ్నతలెత్తుతోంది. 4-6-2025న కిష్టంపేట ఎస్బీఐ అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు బ్యాంకులో ఆడిట్ నిర్వహించారు. బంగారంతో పాటు నగదు సరిగ్గానే ఉందని లెక్క తేల్చుడం వెనక ఆంతర్యం ఏంటన్నది తెలియడం లేదు.

### స్కాంలో సూత్రధారి క్యాషియర్‌యే..

**సీఐ దేవేందర్ రావు**



ఎస్‌బీఐ బ్యాంకులో జరిగిన భారీ స్కాంలో గల్లంతైన బంగారం, నగదుకు ప్రధాన సూత్రధారి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న క్యాషియర్ రవీందర్ అని మంచిర్యాల పట్టణ సీఐ దేవేందర్ రావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజుల నుంచి పట్టణంలో చర్చనీయాంశంగా మారిన బ్యాంకు స్కాం తెరపడిందన్నారు. ఈ భారీ స్కాంలో ప్రధాన సూత్రధారి బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న రవీందర్ ప్రధాన సూత్రధారి అని ఆయన తెలిపారు. నిందితుడు గత మూడు రోజుల నుంచి పరారీలో ఉన్నాడని, ఉన్నత అధికారుల పర్యవేక్షణలో అతనిని అరెస్టు చేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అతనితో పాటు మరో 9పై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

---

### 29న ఓరియంట్ సిమెంట్

# కార్మిక సంఘం ఎన్నికలు

### హైకోర్టు ఆదేశాల మేరకు కార్మిక శాఖ నిర్ణయం

**కాసిపేట, ఆగస్టు 23 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట సమీపం లో ఉన్న అదానీ బి ఓరియంట్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల ఎన్నికలకు ఎట్టకేలకు నోటిఫికేషన్ వెలువ డింది. కొన్నాళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న కార్మిక సంఘాల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు కార్మిక శాఖ చర్యలు తీసుకున్నది. ఈ మేరకు ఈనెల 29న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ఆదిలాబాద్ కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ నోటిఫికే షన్ విడుదల చేశారు. 23వ తేదీ నుంచి 27వ తేదీ దాకా ఈ ఫ్యాక్టరీలో ఉన్న వివిధ కార్మిక సంఘాలకు ప్రచారం చేసుకునేందుకు వీలుగా గేట్ మీటింగ్ నిర్వహణకు అనుమతి ఇచ్చారు. ఎన్నికలు 29వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల లోపు నిర్వహించి అదే రోజు సాయంత్రం ఎన్నికల ఫలితాలను ప్రకటించారున్నారు. సుమారు 1200 మంది దాకా కార్మికులు ఉన్నారు. నోటిఫికేషన్ విడుదల చేయడంతో కార్మిక సంఘాలు ఎన్నికల్లో విజయం సాధించేందుకు కసరత్తు మొదలుపెట్టాయి అధికార కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టియుసి సహా టిఆర్ఎస్ ఏఐటీయూసీ సిఐటియు తదితర అనుబంధ సంఘాలు ఎన్నికల్లో తెలపడనున్నాయి.

